రైతు రుణ మాఫీలో బ్యాంకులు, ప్రభుత్వ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చేయవద్దు 2

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

జర్నలిస్టుల అక్రిడేషన్ల పై హైకోర్టు కీలక తీర్పు 5

సూర్యాపేట బుధవారం 07-08-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 164 పేజీలు: 4 వెల: రూ.1/-

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

- పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు
- తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు
- ప్రతినిధులతో అధికారుల ఒప్పందం





హైదరాబాద్,ఆగస్ట్6(( నిజం చెపుతాం న్యూస్ )

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేంద ుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజ్రీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.



# తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్6 ( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్6( (( నిజం చెపుతాం న్యూస్ )

గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్న అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణ మాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు. కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించు కోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణ మాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాపీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల.

# తెలంగాణలో ఐటీ ఎగుమతుల తగ్గుదల

**ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్**



హైదరాబాద్,ఆగస్ట్6 ( నిజం చెపుతాం న్యూస్ )

: తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు.

ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంఎ÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు.

# ఫైనల్‌కి చేరిన నీరజ్ చోప్రా

హైదరాబాద్,అగస్ట్6 (నిజం చెపుతాం న్యూస్)

అంచనాలను నిజం చేస్తూ... అభిమానుల ఆశలను నిలబెడుతూ... భారత్కు మరో స్వర్ణాన్ని అందించేందుకు... భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్లో అడుగుపెట్టాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో తుది పోరుకు అర్హత సాధించాడు. విశ్వ క్రీడల్లో క్వాలిఫికేషన్ రౌండ్లో 84 మీటర్ల దూరం ఈటె విసిరిన వారు ఆటోమెటిగ్గా ఫైనల్కు చేరుతారు. ఈ క్రమంలో నీరజ్ చోప్రా 84 మీటర్లకు దూరం ఈటెను విసిరి... ఫైనల్కు అర్హత సాధించాడు. ఇక ఫైనల్లో మరోసారి తన కెరీర్ బెస్ట్ను నమోదు చేసి మరో స్వర్ణాన్ని భారత్కు అందించాలని నీరజ్ గట్టి పట్టుదలతో ఉన్నాడు. తొలి త్రోలోనే 89.34 మీటర్లు ఈటెను విసిరిన నీరజ్ చోప్రా సునాయసంగా ఫైనల్లో అడుగుపెట్టాడు. ఇక ఫైనల్లోనూ ఇదే త్రో మరోసారి రిపీట్ అయితే నీరజ్ చోప్రా రెండో స్వర్ణంతో మెరవడం ఖాయం. భారత్ నుంచి బరిలోకి దిగిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా క్వాలిఫికేషన్ రౌండ్లో నిరాశపరిచాడు. తొలి ప్రయత్నంలోనే 80.73 మీటర్ల దూరం ఈటెను విసిరిన జెనా... రెండో ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. మూడోసారి 80.21 మీటర్ల దూరం ఈటె విసిరాడు. ఇప్పుడు జెనా ఫైనల్కు చేరడం వేరే అథ్లెట్ల అర్హతపై ఆధారపడి ఉంది.

# ముగ్గురు తేజో మూర్తులు !

- తెలంగాణ విముక్తికి చేయూత
- జయశంకర్, సుష్మా స్వరాజ్, గద్దర్‌ల విడదీయలేని పాత్ర







హైదరాబాద్,అగస్ట్6(నిజం చెపుతాం న్యూస్)

ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్ధంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గరికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. అజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక..తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్ధనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్దనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధ్రుతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



# తాసిల్దార్ కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



పెన్ పహాడ్ ఆగస్టు 6 నిజం చెప్పుతాం :

తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి జరిపినారు ఈ సందర్భంగా తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణే శ్వాసగా.. తెలం గాణే ధ్యాసగా.. తెలంగాణ లక్ష్యంగా బ్రతికి ..ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిది. బంగారు తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడు అని ఆయన అన్నారు ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన ప్రజలను ముందుండి నడిపించారని అన్నారు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, ఆర్ ఐ అజీజ్ బి, సీనియర్ అసిస్టెంట్ రాధా, జూనియర్ అసిస్టెంట్ పుష్పలత, రికార్డు అసిస్టెంట్ ఎం సైదులు, పి సైదులు, సిహెచ్ సైదులు, సైదమ్మ, యేసు ,నజీర్, అజారుద్దీన్, సునీత, పిచ్చమ్మ ,శేఖర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



సిఐటియు జిల్లా సభ్యులు ఎస్ కే యాకూబ్

గరిడేపల్లి ఆగస్టు 6 (నిజం చెపుతాం)

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 8న బంధు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చాడు. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అర్హత ఉన్న పంచాయతీ కార్మికులకు బిల్ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. వేతనాలు డైరెక్ట్ గా ప్రభుత్వం ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం అందించాలని కోరారు. కార్మికులకి కనీస వేతనంగా రూ. 26000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ సైదులు, గోపాలకృష్ణ, నర్సయ్య, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

## జనగామ పోలీస్ స్టేషన్ లో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన సిఐ, ఎస్ఐ లు, ఏఎస్ఐ ల పై తగిన చర్యలు తీసుకోవాలని..



సూర్యాపేట ఆగస్టు 6 నిజం చెపుతా%శీ% కోర్టుల సముదాయం ముందు కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న న్యాయవాదులు....కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, జీలకర్ర చంద్రమౌళి, టేకుల పల్లి శ్రీనివాసరావు, డాకా శ్రీనివాస్ నాయుడు, తళ్ళ మల్ల హసేన్, కుంట్ల ధర్మార్జున్, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, సీనేపల్లి సోమేశ్వర్, నల్లగుంట్ల అయోధ్య, అనుములపురి సైదులు, కట్ట సుధాకర్, గడ్డల శ్రీనివాస్, దావుల వీరప్రసాద్ యాదవ్, నారాయణ పిచ్చిరెడ్డి, గ్రంధి వెంకటేశ్వర్లు, జిల్లా కుమారస్వామి, గోబీ నవీన్ కుమార్, హనుమాన్ సింగ్, అనంతుల సందీప్, బానోతు మంగు నాయక్, తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సమక్షంలో సీనియర్ జర్నలిస్ట్ తల్లాడ చందన్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట్ ఆగస్టు 6 నిజం చెపుతాం :

సీనియర్ జర్నలిస్టు, జె న్యూస్ చానల్ ఎడిటర్ తల్లాడ చందన్ జన్మదినం సందర్భంగా వైట్ హౌస్ నందు మాజి మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారి,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి గారి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ గార్లలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సహచర జర్నలిస్టు లతో కలిసి కేక్ కట్ చేశారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జర్నలిస్టు లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్ లు ఎలిమినేటి అభినయ్, కుంభం రాజేందర్, అన్నెపర్తి రాజేష్, రుద్రంగి రవి,నరేందర్ నాయుడు, సాయినేత, సీనియర్ జర్నలిస్టులు తోట నర్సయ్య, బొజ్జ ఎడ్వర్డ్, నంది పాటి సైదులు, కొండ్లె క్రిష్ణయ్య గుప్త, కలకోట లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



సూర్యాపేట మండలం జాటోత్ తండా ఆవాసం బోజ్యతండా లో ఘటన లిలిలి

సూర్యాపేట్ ఆగస్టు 6 నిజం చెపుతా%శీ% న్యూస్

ఇంట్లో నీటి మోటార్ కు కరెంట్ సప్లై కావడంతో ప్రమాదానికి గురై తండాకు చెందిన వాంకుడోత్ నాగు నాయక్ అక్కడిక్కడే మృతి మృతునికి భార్య లలిత, ఇద్దరూ కుమార్తెలు, కుమారుడుమృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు

# రైతు రుణ మాపిలో బ్యాంకులు బిప్రభుత్వ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చేయవద్దు

- ప్రభుత్వ నిబంధనలు సవరించి అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేయాలి
- రుణమాపి కాని రైతులు కల్మలచెర్వు కెనరా బ్యాంకు ముందు పెద్ద ధర్నా
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి ఆగస్టు 6 (నిజం చెపుతాం)

అర్హులై వుండి రుణ మాఫీకాక రైతులు ఇబ్బంది పడుచున్నారని, సాగర్ నీళ్లు వచ్చి ముమ్మరంగా వ్యవసాయ పనులు నడుస్తున్న తరుణంలో కూడ రుణ మాఫీ కి బ్యాంకుల ముందు ధర్నా చేయటం ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన అన్నారు. మంగళవారం రోజు రుణమాఫీ కానీ రైతులు గరిడేపల్లి మండలం లొని కల్మల చెర్వు కెనరా బ్యాంకు ముందు పెద్ద ఎతున్న చేసిన ధర్నా లో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు, రైతులందరు బ్యాంకులలో రెండు లక్షల రూపాయల రుణం తీసుకోండి, మేము అధికారంలోకి రాగానే మాపీ చేస్తామని చెప్పి, అధికారం లోకి వచ్చిన తర్వాత పనికి మాలిన నిబంధనలు పెట్టి, ఒక రైతు అప్పు మాపీ అయితే ఒక రైతు అప్పు మాపీ కాక, మాపీ కాని రైతులు బ్యాంకుల చుట్టూ, ఆఫీస్ ల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ మానసికంగా ఆందోళనకు గురి అవుచున్నారని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయము కొరకు పట్టాదారు పాస్ బుక్స్ పెట్టి రుణాలు తీసుకున్న ప్రతి రైతు రుణాన్ని రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసి ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకొవాలని ఆయన అన్నారు. గరిడేపల్లి మండలం లో అర్హులై వుండి రుణ మాఫీ రాని వారూ అన్ని బ్యాంకులలో వందల మంది రైతులు వున్నారని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అధికారులతో విచారణ జరిపించి, అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేసి వారిని ఆధుకొవాలని, గత ప్రభుత్వ కాలంలో రుణ మాఫీ కాక, ఇప్పుడు కాక వారు, వారి కుటుంబ సభ్యులు కూడ ఇబ్బంది పడుచున్నారని, ప్రభుత్వానికి రైతు రుణ మాఫీ పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతుల రుణాలను మాఫీ చేసి వారి కుటుంబాలను అర్ధికంగా ఆధుకొవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా లో రైతులు కీసర చిన్న వెంకాయ్యా, జానపటి కొల్లయ్య, జక్కంపూడి శ్రీనివాస్, చప్పిడి శంబిరెడ్డి, పోకల అంజనేయులు, కొత్త చంద్రరెడ్డి, మంగళపల్లి వెంకన్న, ఈద నాగరాజు, చంద్రయ్య, ఆర్తి వెంకన్న, పోకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు విద్య, వైద్యం అందించాలి



హుజూర్నగర్ 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే వారికి కార్పొరేట్ హాస్పిటల్స్ కి మించి వి ఐ పి స్థాయి లో మెరుగైన వైద్యం అందించాలి

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 6 (నిజం చెపుతాం)

హుజూర్నగర్ లోని 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించి నిరుపేదల మనుసులు గెలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం హుజూర్నగర్ లోని 100 పడకల హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి సూపరిటీడెంట్, డాక్టర్లు , స్టాప్ నర్సు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి అన్ని విభాగాల సిబ్బంది వివరాలు అలాగే ఓ పి, ఐ పి సేవలు, మెడికల్ స్టోర్ వివరాలు, ఆహారం,శానిటేషన్ వివరాలుఅడిగితెలుసుకున్నారు.హాస్పిటల్ లో అందిస్తున్న ఆహారం,శానిటేషన్ సేవలు పై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.నిరంతరం సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి కార్పొరేట్ స్థాయి కి మించి మెరుగైన వైద్య సేవలు అందించాలని నాణ్యమైన మెడిసిన్స్ ఇవాలని మంత్రి సిబ్బందికిసూచించారు.తదుపరి ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్బంగా మంత్రి సిబ్బంది కి సూచించారు. నిరుపేదలకు విద్య, వైద్యం అందించటం కోసం గత 30 సంవంత్సరాలుగా కృషి చేస్తున్నా అని,హాస్పిటల్ లో పేదల వైద్య సేవల విషయం లో ఏమైనా నిర్లక్ష్యం జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించటంలో గాని, నాణ్యమైన మెడిసిన్స్, ఆహారం, శానిటేషన్ సేవల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో సూపర్ టిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,డి సి హెచ్ వెంకటేశ్వర్లు,స్టాఫ్ నర్సులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




చింతపల్లి ఆగస్టు 6 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిగా సురిగి శేఖర్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శీనన్న మరియు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న సురిగి శేఖర్ వారి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ మండలం మరియు జిల్లా ఫోటోగ్రాఫర్ల కోసం పాటుపడుతూ తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో ఉండాలని కృషి చేస్తూ భావితరాల వారికి ఆదర్శంగా ఉంటానని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్,నహీమ్, శివ,గిరి, వెలుగు శ్రీనివాస్ చింతపల్లి మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమకారునికి నివాళులు ప్రొఫెసర్ గా ఉండి ఉద్యమానికి బాటలు వేశారులిలిలిలి



సూర్యాపేట్ ఆగస్టు 6 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్లి

సూర్యాపేట పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మరియు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ ఆచార్య తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కీర్తిశేషులు జయశంకర్ గారి జయంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, పెన్పహాడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, దేశగాని శ్రీనివాస్, మీనయ్య, కట్ల మురళి, చింటూ, మహిళా నాయకురాలు అంజమ్మ, మున్సిపల్ డి ఈ సత్య రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సాలగండ్ల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శశి కుమార్, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, అసిస్టెంట్ గౌస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజుర్నగర్ డిగ్రీ కాలేజీకి కోటి రూపాయలతో మౌలిక వసతులు కల్పన....మంత్రి



హుజూర్నగర్ జూనియర్ కాలేజీలో కోటి రూపాయలతో నూతన తరగతి గదులు ల్యాబ్స్ ఏర్పాటు.....

ప్రభుత్వ కాలేజీ లో చదివే విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ ఆయా కోర్సులలో ప్రధమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడల్ బహుకరిస్తాను.....మంత్రి

3కోట్ల రూపాయలతో 3వ వార్డ్ లో చేపట్టే పనులకు శంకుస్థాపన చేసిన .. మంత్రి

టౌన్ హాల్, మిని స్టేడియం స్థలము పరిశిలించిన... మంత్రి

ఫోటో నెంబర్ 04,05

హుజూర్నగర్ ఆగస్టు 06( నిజం చెపుతాం)

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం కోసం అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి హుజూర్నగర్ లోని డిగ్రీ,ఇంటర్ కాలేజీలను సందర్శించారు.ముందుగా డిగ్రీ కాలేజీ కి వెళ్ళి అధ్యాపకులతో, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ నేను గతంలో మంత్రిగా ఉన్నపుడే హుజూర్నగర్ కి డిగ్రీ కాలేజీ మంజూరు చేపించినని అప్పుడు 48 మంది విద్యార్థులతో మొదలై నేడు 450 మంది చదువుకుంటున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గత 10 సంవంత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, విద్యార్థుల మీద ఉన్న అభిమానంతో నేనే కాలేజీకి వచ్చానని వారం రోజులలో కాలేజీకి ఐదు లక్షల రూపాయలతో కంప్యూటర్లు మంజూరు చేస్తానని తెలిపారు. తదుపరి అధ్యాపకులు, విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొని రాగానే వెంటనే విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తో మాట్లాడారు.అలాగే డిగ్రీ కాలేజీ కి కోటి రూపాయలుతో మంజూరు చేపిస్తానని వాటితో మౌళిక వసతులు ఏర్పాటు, ల్యాబ్ లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవచ్చు అని అలాగే ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే ఆయా కోర్స్ లలో ప్రధమ ర్యాంక్ సాధించిన వారికి గోల్డ్ మెడల్ అందజేస్తానని మంత్రి తెలిపారు.తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని చదువు తోనే మనకు సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వం లో మెరుగుపర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువత కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమం లో డిగ్రీ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రియాంక, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, అండ్ బి ఇంచార్జి ఈ ఈ కాజన్ గౌడ్ ,ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



కోదాడ, ఆగస్టు 06 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని జాతీయ రహదారి బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా మెయిన్ రోడ్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ రూపకర్త శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కోదాడ విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ప్రముఖులు మాట్లాడుతూ,జయశంకర్ సార్ ఉద్యమస్ఫూర్తిని, విద్యార్థుల ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రాయపూడి వెంకటనారాయణ, వీరభద్రా చారి, నరసింహారావు చారి, వెంకటాచారి, పంది తిరుపతయ్య ,కాజా, మార్కండేయ, బడుగుల సైదులు, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సి.యం.ఆర్.యఫ్ చెక్కును పంపిణీ చేసిన....నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ నియోజకవర్గం......
ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు......మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట వాస్తవ్యుడు, జీ. లింగయ్యకు మంజూరైన 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన......నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. ఎమ్మెల్సీ గారితో పాటు...... లికౌన్సిలర్ చిలుకూరు రమాదేవిశ్యామ్, పిసికే ప్రసాద్, హనుమాన్ పేట యువకులు మహేష్ యాదవ్,యాదగిరి,సైదులు, తదితరులు పాల్గొన్నారు.లి

## ప్రొఫెసర్ కు ఘన నివాళి-పోలగాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6(నిజం చెపుతాం). మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు పోల గాని వెంకటేష్ గౌడు ప్రొఫెసర్ జయశంకర్ సారు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను చాటిన మహనీయుడు లి ఆయన అడుగుజాడలల్ ఈ రోజు ప్రొఫెసర్ జయశంకర్ సారు జయంతి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోల గాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలకల మురళి యాదవ్ వెంకన్న యాదవ్ జానీ సైదాచారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సారు-నల్లమోతు భాస్కర్ రావు



చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బి ఆర్ ఎస్పార్టీ నాయకులు, ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, రైతు సంఘం నాయకులు..
రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను చాటిన మహనీయుడు
ఆయన అడుగుజాడలల్లో నడవాలి..
మిర్యాలగూడ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు అన్నారు.ఈ రోజు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి గారితో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమములో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మాజీ జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జిల్లా రైతు బంధు మాజీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపిపి అమరావతి సైదులు, మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, మహిళా అధ్యక్షురాలు పెంద్యం పద్మ, చిత్రం ఉమా, విద్యార్థి నాయకులు ఎండి. షోయబ్, కౌన్సిలర్లు రమావత్ కమలి భీమ్లా నాయక్, సాధినేని స్రవంతి శ్రీనివాస రావు, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, కార్మిక విభాగం నాయకులు అయిల వెంకన్న, వాజీద్, పేరాల కృపాకర్ రావు, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు సందేశీ అంజన్ రాజు, ఆసిఫ్, చామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ వరద బాధితులకు అండగా ఉందాం...

- అన్ని విధాలుగా సహకారము అందించి ఆదుకుందాం....
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 06(నిజం చెపుతాం)
కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలోని వరద బాధితుల అండగా ఉందామని,అన్ని విధాలుగా సహకారం అందించి ఆదుకుందామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. వరద బాధితుల సహాయార్థం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి పట్టణంలోని మండలానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో కొండ చర్యలు విరిగిపడి వాగులు వంకలతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాదిమంది గాయాలపాలై క్షతగాత్రులుగా సర్వం కోల్పోయి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారందరినీ మానవత దృక్పథంతో ఆదుకోవడానికి ప్రజలు రాజకీయాలకతీతంగా ముందుకు వచ్చి అన్ని విధాల సహకారం అందించాలని కోరినారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేకమంది మేధావులు సినీ కళాకారులు అభ్యుదయవాదులు తమ వంతు సహకారం అందిస్తున్నారని వారందరికీ సిపిఎం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈరోజు వివిధ ప్రభుత్వ ఆఫీసులలో సహకారం అందించిన ఉద్యోగస్తులకు అధికారులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, చీమలకొండూరు శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సారు జయంతి తిరునగర్ భార్గవ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6(నిజం చెపుతాం). ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మన మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ ఛైర్మన్ శ్రీ తిరునగరు భార్గవ్ అన్న గారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వినికిడి సమస్యతో బాధపడుతున్న బాలునికి 5 ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు6(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపెల్లి,గ్రామానికి చెందిన జక్కర్తి వరుణ్ తేజ్,తండ్రి బిక్షం వినికిడి సమస్యతో బాధప పడుకున్నాడు.ఈ విషయాన్ని విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియజేశారు.ఆయన బాలుని వైద్య ఖర్చులకోసం ఎల్ఓసి ముందస్తు దవఖాన ఖర్చులకొరకై బాలుడి పూర్తి చికిత్స కోసం 5 ఐదు లక్షల రూపాయలు ఎల్ఓసిని అందజేశారు.ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 06(నిజం చెపుతాం)
భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయ శంకర్ గారి జయంతి సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా ప్రత్యేక నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, అధికారులు,ప్రజా ప్రతి నిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 6(నిజం చెపుతాం):నారాయణపురం మండల కేంద్రంలో నార్కట్పల్లి కిమ్స్, హాస్పిటల్ శంకరానంద స్వామీజీ,స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగన్,ముఖ్యఅతిథిగా వచ్చి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ యజమాని చిలివేరు అంజయ్య,సికిలమెట్ల నరేష్,నారాయణపురం సెక్రటరీ నరేష్,వైద్యులు శివ,రంజి,శ్రీదేవి, సుమల,మనిషా,అఖిల్,విష్ణు, కిషోర్,వీఆర్వో సందీప్, శశికాంత్,సతీష్,వెంకటేష్,పవన్ గాలయ్య,జాను,తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



రాజాపేట,ఆగస్టు 6(నిజంచెపుతాం)
తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నారికేల సమర్పణ తహసిల్దార్ దామోదర్ గావించారు. జయశంకర్ గూర్చి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రారంభమైన భూ సర్వే లు



తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 6 (నిజం న్యూస్ :)–
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా భూ సమస్యల పైన తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసిన భాగంగా ఈరోజు చింతలపాలెం గ్రామ శివారులో 162 సర్వే నెంబర్ లో, తిమ్మాయిపాలెం గ్రామ శివారులో 39 సర్వేనెంబర్ లో, తూనికి నూతల గ్రామ శివారులో 45 సర్వే నెంబర్ లో కాస్తు, కబ్జా ఆధారంగా భూ సర్వే ప్రారంభమయ్యాయి. తహశీల్దార్లు, సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో కార్యక్రమంలో పాల్గొన్న డి ఎల్ పి ఓ




రాజాపేట,ఆగస్టు 6( నిజంచెపుతాం)
రాజాపేట మండలం నరసాపురం గ్రామాన్ని మంగళవారం డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 2 వ, రోజు నర్సాపూర్ గ్రామంలో డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, యంపివో కిషన్, పంచాయతీ కార్యదర్శి,ర్యాలీ నిర్వహించి,మొక్కలు నాటి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.తదనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతను పచ్చదనం పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవ వేడుకలు

**జిల్లా సంక్షేమ అధికారి క్రిష్ణవేణి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 06(నిజం చెపుతాం)
భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని హుస్నేనాబాద్ అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



సంక్షేమ అధికారి క్రిష్ణవేణి కార్యక్రమానికి హాజరై ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగించాలనీ, ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. అప్పుడే బిడ్డ పెరుగుదల బాగుండి వయస్సుకు తగినంత బరువు పెరగడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ముఖ్యంగా అంగన్వాడి గర్భిణీ స్త్రీలు, తల్లులు అందరూ కూడా తగిన జాగ్రతలు పాటించాలి అని పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీపిడీవొ శైలజ, సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్లు అనిత,భువనేశ్వరి, రుక్మిణీ,శ్రీలత,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు విగ్రహావిష్కరణ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రాణం పణంగా పోరాడిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా, మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మనం చూడగలిగాము. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ప్రత్యేకంగా పాల్గొని జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితం అంకితం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ గారి విగ్రహాన్ని వారి జయంతి సందర్భంగా ఆవిష్కరించడం చాలా గర్వకారణం" అని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ గారు నిరంతరం తెలంగాణ కోసం పోరాడి, ఆజన్మ బ్రహ్మచారి గా ఉంటూ తన జీవితాన్ని తెలంగాణ భవిష్యత్తు కోసం అంకితం చేశారు. ఆయన కృషి తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో కూడా ఈ మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. "మేము విగ్రహం ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసుకున్నప్పటికీ, మా ప్రయత్నాలను అడ్డుకున్న వారితోనే ఈరోజు విగ్రహానికి దండ వేయించాము. ఇది సమాజానికి, రాజకీయ నాయకులకు ఒక మంచి సందేశం. రాజకీయాలు సామాజిక బాధ్యతగా ఉండాలి, కాని రాజరికంగా చేస్తే కాలం సమాధానం చెబుతుంది" అని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి రంగారెడ్డి శంకర్ నాయక్ నాగార్జున చారి మారం శ్రీనివాస్ కార్పెంటర్స్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ముఖ్యంగా పాల్గొన్నారు.

## మునుగోడు మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించిన శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి



సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే గ్రామ పరిశుభ్రంగా ఉండాలి

గ్రామ వాతావరణ బాగుండాలంటే మురికినీటి వ్యవస్థ పకడ్బందీగా అమలు చేయాలి

మొదటి ప్రాధాన్యతగా గ్రామ పరిశుభ్రత,, శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలి

గ్రామాలలో బెల్ట్ షాప్ ల ద్వారా మద్యం అమ్మినట్టు మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండని పంచాయతీ కార్యదర్శులకు సూచన

మునుగోడు ఆగష్టు 06 (నిజం చెబుతాం): మునుగోడు మండలంలోని అన్ని గ్రామలలో ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా మురుగునీటి వ్యవస్థ ను పటిష్ట పరచడానికి కావలసిన నిర్మాణ పనుల ఎస్టిమేషన్స్ సిద్ధం చేయాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..గత 12 రోజుల్లో క్రితం జరిపిన సమీక్షలో సూచించిన పనులకు సంబంధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీకి వనరుల లభ్యత ఏ రకంగా ఉంది.. ఖర్చు ఎంత ఉంది అనే విషయాలపై విపులంగా చర్చించారు... గ్రామంలో ఉన్న వనరులతో మొదటి ప్రాధాన్యతగా మురుగు కాలువలను శుభ్రం చేయాలని, గ్రామాలలో ఖాళీగా ఉన్న స్థలాల్లో నీరు నిలవ ఉండకుండా చూడాలని, ఆ స్థలాలలో పిచ్చి చెట్లు కంప చెట్లు మొలిస్తే వాటిని తొలగించాలని, మురుగు నీటి నిల్వ ఉండకుండా నిర్మించే మురుగు కాల్వలను గుర్తించి వాటికి ఎంత ఖర్చవుతు ందో అంచనా వేసి పంపియాలని కోరారు... అదేవిధంగా వీధి దీపాలు సరిగా ఉన్నాయా లేవా... లేనియెడల వాటికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి ఇవ్వాలన్నారు... మునుగోడు నియోజకవర్గంలో గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉండడానికి అవసరమయ్యే నిధులు ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు... గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మినట్టు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి అని బెల్ట్ షాపుల నిర్మూలన విషయంలో మీ వంతుగా సమాచారం ఇవ్వాలన కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, మునుగోడు ఎంపీడీవో పూజ, 27 గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు...

## బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 6 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ తెలిపారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్సై జగన్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహిస్తే సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయని తెలిపారు. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసిన సమయంలో ప్రజలు ఎవరు కూడా వారి తరపున మాట్లాడడానికి స్టేషన్ కు రావద్దని కోరారు.

## మునుగోడు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి



మునుగోడు ఆగస్టు 06 (నిజం చెపుతాం): మునుగోడు మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చౌటుప్పల్ రోడ్డు నుండి నల్గొండ రోడ్డు వరకు 14 కోట్ల వ్యయంతో ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన. మునుగోడు నుండి నాంపల్లి రోడ్డు వరకు 10 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన. మునుగోడు పట్టణంలో మూడు కోట్ల వ్యయంతో 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారికి నివాళులు... బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం) మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ ఉద్యమకారులు , ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులు ప్రజా గాయకులు తమ పాటలను తూటాలుగా వదిలి ప్రజలను చైతన్య పరుచుతూ నియంతల పాలనపై పోరాటం చేసిన గొప్ప నాయకులు గద్దర్ గారు...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక కూడా నియంత పాలనలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని గ్రహించి వారిని గద్దె దించేందుకు తన గళం విప్పి పోరాడి.. నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవ్వడానికి కృషి చేసిన వారు అని అన్నారు... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వారు మనలో లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ తెలుగు దినపత్రిక ను ఆవిష్కరించిన బత్తుల లక్ష్మారెడ్డి

- మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం)
- సామాన్యుడి ఆయుధం వార్త పత్రికలు మీడియా..ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం)

తెలంగాణ దినపత్రిక పేపర్ ను మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్ రిపోర్టర్ భరత్ సమక్షంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికా రంగంలో తెలంగాణ పత్రికకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన పత్రిక. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ పత్రిక అశేష ప్రజాదరణ పొందినది అన్నారు ప్రజల ఆయుధం వార్తాపత్రికలు మీడియా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తూ వారికి అండగా ఉండేదే పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు చేరవేయడం లో నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛనిస్తూ అండగా ఉంటుందన్నారు. సామాన్య ప్రజలకు అన్యాయం జరిగిన సెకండ్ లోనే అండగా ఉండి వారికి ధైర్యాన్ని అందించేదే పత్రికలు మీడియా ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసే హక్కు పాత్రికేయులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మడబోయిన అర్జున్ వేములపల్లి మండల మాజీ ఎంపీపీ పుట్టల కృపయ్య ఆమనగల్లు గ్రామ మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్ మండల యువ నాయకులు సందీప్ నాయుడు మాతంగి ప్రసాద్ వాకిటి యల్లయ్య తక్కలపల్లి సురేష్ బంటు రమేష్ సూర్య వెలుగు మిర్యాలగూడ డివిజన్ రిపోర్టర్ శివ ప్రజా సాక్షి రిపోర్టర్ సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సభ



సంస్థాన్ నారాయణపురం అగస్టు 6 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు మంచాల హిమాలీ ఇయన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మానవ సమాజం కోసం తన కళ ద్వారా ప్రజలను మమేకము చేసి ప్రశ్నించే తత్వాన్ని ఈ సమాజానికి అందించిన గొప్ప కళాకారుడు గద్దరని. ఎన్నో అద్భుతమైన పాటలను పాడుతూ ఆడుతూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన గొప్ప కళ సంపద గద్దర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు ఉప్పల ఆంజనేయులు,గద్దర్ పైన పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,అందే యాదయ్య యాదవ్,ఎర్రోళ్ల లింగస్వామి,మంచాల కృష్ణయ్య,మహేశ్వరం విఘ్నేశ్వర్,ఈసం యాదగిరి,కందాల ఎల్లయ్య,కాంగ్రెస్ నాయకులు కోడూరి బీరయ్య,ఈద బుగ్గ రాములు,సింగిల్ విండో డైరెక్టర్ నీళ్ల జంగయ్య,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాములు,సూరపల్లి యాదయ్య,బద్దం శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో శ్రవణ్ కుమార్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 6 (నిజంచెపుతాం):రాష్ట్రంలో జరుగుతున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి బరిలో ఉన్నట్లు బడుగు శ్రవణ్ కుమార్ తెలిపారు. గతంలో బల్మూరు వెంకట్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్యుఐ లో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాడి సాధించడంలో క్రియాశీలక పాత్ర వహించారు,మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6 ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకుపోవడంతో పాటు పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికీ అప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల కి చేరవేసి పార్టీకి విధేయులుగా ఉండి యువత కి అందుబాటులో ఉండి శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీసులతో ఈ నెలలో జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో బరిలో నిలిచానని, యూత్ కాంగ్రెస్ సభ్యులంతా విత్ ఐవైసి యాప్ లో రిజిస్టర్ చేసుకొని తనకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ ఆలీ



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 6 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం దోమలపెల్లి కిరణ్,స్వాతి దంపతుల, కుమార్తె కృతిక పుట్టినరోజు వేడుకలు స్థానిక జైహింద్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీను,అందె నరేష్ యాదవ్,సింగం కృష్ణ,వంగరి రఘు,వీరామల్ల జంగయ్య గౌడ్, సూరెపెల్లి జవహర్,విడం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌకకు ఘన నివాళి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం).

ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా జాడి రాజు గారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రాళ్లపల్లి రవి, షెడ్యూల్ క్యాస్ట్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, ఎంపీటీసీ లా ఫోరంనల్లగొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, మాల మహానాడు జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు నివాళులర్పించిన టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 06(నిజం చెపుతాం)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వలస పాలనలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అస్తిత్వం పై జరుగుతున్న అన్యాయాలను విరోచితంగాఎదిరించి తొలి మలిదశ తెలంగాణ పోరాటం ఉద్యమానికి ఉపిరిలూదిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ మార్గదర్శకులు అని టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను భువనగిరి పట్టణ కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా వడ్రంగి పారిశ్రామిక,విశ్వకర్మ కార్యాలయంలో అయన చిత్రపటానికి తంగళ్ళపల్లి రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం ఆరు దశాబ్దాలు తన జీవితాన్ని సర్వసం అంకితం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటన చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేవలం కేసీఆర్ కుటుంబం తప్ప తెలంగాణ ఉద్యమకారుల చరిత్రను కెసిఆర్ విస్మరించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని హైదరాబాద్ లోని ట్యాంక్ బాండ్ మీద ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో వారి పేరు మీద ఒక ఎకరం స్థలంలో తెలంగాణ ఉద్యమ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిపే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కుందార కృష్ణచారి,అధ్యక్షులు వడ్లకొండ ఉపేంద్ర చారి, గౌరవ అధ్యక్షులు చిన్నోజు బ్రహ్మచారి, కట్క మోజు ప్రతాప్ చారి,కూరెల్ల సుదర్శన్, జనగాం నరసింహ చారి, చక్రపాణి,నాగార్జున చారి, బాలా చారి,నాగ చారి, సత్యనారాయణ ,పెంటా చారి,బిక్షపతి,నరసింహ చారి,లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, బాలకిషన్,బాలరాజు, శ్రీధర్,నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వీ ఆర్ వో ఇండ్ల సత్తయ్య మృతి



రాజాపేట,ఆగస్టు6( నిజంచెపుతాం) రాజాపేట మండలం బేగంపేట గ్రామం లో మాజీ పట్వారీ వి. ఆర్. ఓ. ఇండ్ల సత్త య్య (73) మంగళవారం రోజున ఆరోగ్యం బారిన పడి మరణించారు. రాజాపేట మండలం, యాదగిరి గుట్ట మండల వీ ఆర్ వో గా చక్కగా బాధ్యతలు నిర్వర్తించి ఎంతో మంది కి సేవలు అందించారు. అతని కి 2010లో ఉత్తమ వి ఆర్ ఓ అవార్డు కూడా అందజేశారు. రిటైమెంట్ అయిన తరువాత ఆయనకున్న మంచి పేరుతో రిజర్వేషన్ లో తన భార్య 2013లో గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కాగా సత్తయ్య గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ఇతని మృతి పట్ల గ్రామ ప్రజలు, తాజా మాజీ సర్పంచి పంబ కరుణాకర్, ఇతర పార్టీ పెద్దలు సానుభూతి తెలియ జేశారు. ఇతని అంత్యక్రియలు స్వగ్రామం బేగంపేట లో బుధవారం రోజు జరుగనున్నాయని తెలిపారు.

## పాముకుంట ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులు

రాజాపేట, ఆగస్టు6( నిజంచెపుతాం) రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేశ్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అందరితో "సార్" అనిపించుకునే ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనం గురించి, తెలంగాణ ఉద్యమంలో అయన పాత్ర ,విద్యార్థి దశ నుండి స్వరాష్ట్ర సాధనలో భాగస్వామ్యం గురించి విద్యార్థులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యానందం,పారిజాత, గణేష్,నారాయణ,ఎం .విజయ లక్ష్మి,బాలరాజు,రామాదేవి,ప్రభ, శ్రీనివాస్,ఝాన్సి లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించిన చింతపల్లి మండల బిజెపి



మండల అధ్యక్షులు శివర్ల రమేష్

చింతపల్లి ఆగస్టు 6 నిజం చెపుతాం

చింతపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి, పద్మ విభూషణ్ శ్రీమతి సుష్మా స్వరాజ్ గారికి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూ భారత రాజకీయ వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన నాయకురాలు సుష్మా స్వరాజ్ గారు తెలంగాణ ఉద్యమానికి విశేషంగా సహకరించి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతపై పార్లమెంట్ వేదికగా గలమెత్తి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ చిన్నమ్మ పేరుగాంచిన ఆ మాతృమూర్తి ఆశయ సాధనలో అందరం కూడా భాగస్వామ్యం కావాలి వారికి ఘనమైన నివాళులు అని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి వెన్నాం శేఖర్, బీజేవైఎం నాయకులు గొడ్డటి మధు, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్,, శివకుమార్, మోరా వెంకటరమణ,శ్రీనివాస్ రెడ్డి. గడ్డి మహేందర్ ,,తుల రామకృష్ణ ,,రాపర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను సన్మానించిన భోగ సంతోష్



ఆలేరు ఆగస్టు 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బదిలీపై వచ్చిన ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ గౌడ్ ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్,శంకర్,సాయికుమార్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి బీసీ నేత జూకంటి ప్రవీణ్

యాదగిరిగుట్ట,ఆగస్టు6( నిజంచెపుతాం)ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన పాత్ర మరువలేందన్నారు.

## మాదకద్రవ్యాల రహిత నల్లగొండ జిల్లాకు మిషన్ పరివర్తన్.. సీఐ నాగార్జున



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 6 (నిజం చెపుతాం)

మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా, నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఈరోజు జడ్పీహెచ్ఎస్, బక్కలవాడ స్కూల్ నందు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మారకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాల గురించి మరియు సైబర్ నేరాలు, షీ టీం %ఉ% డయల్ -100 ల యొక్క ప్రాముఖ్యత గురించి టూ టౌన్ సీ ఐ నాగార్జున గారు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం కరుణాకర్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రామావత్ పీత్యా నాయక్ మృతి బాధాకరం

చింతపల్లి ఆగస్టు 6 నిజం చెపుతాం



చింతపల్లి మండల పరిధిలోని దేనియ తండా గ్రామానికి చెందిన రమావత్ పీత్యా నాయక్ మరణం బాధాకరం అని ఈ విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో మృతుడి భౌతిక కయానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షులు నాగభూషణ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి,దేవరకొండ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెరా హరికృష్ణ, మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

### అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు

హైదారాబాద్ :

చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ,సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలలలో పారదర్శక మరియు హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ఆదేశించింది.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల పై హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్ ఆగస్టు 6 నిజం చెప్పుతాం:




పత్రికల్లో పనిచేసే వారికి ప్రభుత్వ గుర్తింపు (అక్రిడిటేషన్) కార్డుల జారీలో చిన్న పత్రికలను ఎ, బి, సి, డిలుగా విభజించడం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. దీనికి సంబంధించి జీవో 239 షెడ్యూలు-ఇలోని నిబంధలను కొట్టివేసింది. అక్రిడిటేషన్‌కు సంబంధించి 2016లో జారీచేసిన జీవోలోని నిబంధనలు వివక్షాపూరితంగా ఉన్నాయని, వాటిని కొట్టివేయాలంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన టి.కృష్ణ మరో ముగ్గురు 2016లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల చిన్నపత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రయోజనాలు లభించడంలేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం చిన్న పత్రికలను విభజించడానికి ప్రభుత్వం సహేతుక కారణాలను పేర్కొనలేదని, ఆ నిబంధనలు చెల్లవని స్పష్టం చేసింది. రెండు నెలల్లో చిన్న పత్రికల జిల్లా, నియోజకవర్గ విలేకరులకు ప్రయోజనం కలిగించేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎం పి ఓ సంజీవయ్య




పెన్ పహాడ్ ఆగస్టు 6 నిజం చెపుతాం:

మండల పరిధిలో వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వేచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించినారు కార్యక్రమముల లో భాగంగా మంగళవారం ధూపహాడ్ గ్రామములో స్వేచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో డ్రైనేజీలు వీధులలో ఉన్న పిచ్చి మొక్కలు ప్రాథమిక పాఠశాలలో వాటర్ ట్యాంకులు బీజింగ్ పౌడర్ తో క్లీనింగ్ చేసినారు ఈ సందర్భంగా ఎం పీ ఓ సంజీవయ్య మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాత కుళాయిలలో పాత టైర్లల్లో పాత ప్లాస్టిక్ డబ్బాలలో నీరు నిలువ ఉండటం వలన తోక పురుగులు దోమలు ఏర్పడి అవి కుట్టడం వలన పలు రకాల వ్యాధులు సంభవిస్తాయని ఆయన ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీవో రవి, మండల సూపరిటెడ్ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి భాసని స్వప్న, వివికెలు దూత శ్రీనివాస్, మసనం మధుసూదన్, గ్రామపంచాయతీ సిబ్బంది గుగ్గిళ్ళ ఏడుకొండలు, నన్నెపంగా కిరణ్, మాతంగి సైదులు, గుగ్గిళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 6 నిజం చెప్తాం

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్. పట్టణ అధ్యక్షులు గోపాగాని శ్రీనివాస్ నియోజకవర్గఅధ్యక్షులు గునిగంటి సంతోష్ నాయకులు తడకమళ్ల రవికుమార్ గోపగాని వెంకన్న యాకు నాయక్. రాములు నాయక్.. బిక్సమ్ నాయక్.. రవి నాయక్, బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



పెన్ పహాడ్ ఆగస్టు 6 నిజం చెప్పుతాం :పెన్ పహాడ్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి జరిపినారు ఈ సందర్భంగా ఎంపీడీవో జన్యనాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణే శ్వాసగా.. తెలం గాణే ధ్యాసగా.. తెలంగాణ లక్ష్యంగా బ్రతికి ..ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిది. బంగారు తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడు అని ఆయన అన్నారుఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన ప్రజలను ముందుండి నడిపించారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సంజీవయ్య, సూపరేటెడ్ బాణాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, టైపిస్టు మహేష్, కంప్యూటర్ ఆపరేటర్స్ సైదులు, విశ్వం ,శివ, టెక్నికల్ అసిస్టెంట్స్ అనూష, బుచ్చన్న, వెంకటేశ్వర్లు, ఏక స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సరోజ, అటెండర్స్ వెంకన్న, ఉదయ్ కుమార్, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు లేని నిరుపేదలకి ఇల్లు కట్టించడమే నా ధ్యేయం మంత్రి

పేదవారి జీవితాలలో వెలుగు నింపటమే నా ఆశయం...

ఆదర్శ కాలనిలో 112 ఎకరాలలో 2160 ఇల్లుల నిర్మాణం త్వరలో పూర్తి.... మంత్రి

పేదల ఇళ్లను గత పదేళ్లుగా పట్టించుకొని ప్రభుత్వం... ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే నిరు పేదలకోసం ఇల్లుల నిర్మాణం వేగవంతం..

ఐ ట్ ఐ కాలేజీ అలాగే ఏటీసీ సెంటర్ వర్క్ షాప్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన.....

మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 06( నిజం చెపుతాం)

ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించటమే ప్రజా ప్రభుత్వం ఆశయం అని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిఅన్నారు.మంగళవారం హుజూర్నగర్ లోని ఆదర్శ కాలనీ లో నిర్మించే ఇల్లులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసిపరిశీలించారు.ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులకి,కాంట్రాక్టర్ కి మంత్రిఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని హుజూర్నగర్ టౌన్ లో ఇల్లు లేని వారి అందరికి ఇల్లులు ఇస్తామని మంత్రి తెలిపారు .మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని మంత్రి అన్నారు. రాష్టం లో ని ప్రతి నియోజకవర్గం లో 3500 ఇల్లుల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అలాగే త్వరలోనే ఆదర్శ కాలనీ లోని 2160 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి నిరు పేదల జీవితాలలో వెలుగు నింపుతానని మంత్రి ఈ సందర్బంగా అన్నారు.

తదుపరి ఐ టి ఐ కళాశాల అలాగే ఏ టి సి సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్న విభాగాలలో వారికి విద్యను బోదించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించటం కోరకు ఐ టి ఐ కళాశాలలో %ూుజ% సెంటర్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని మంత్రి ఈ సందర్బంగా తెలిపారు.క్రిస్టియన్ స్మశాన వాటికను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్ డిఓశ్రీనివాస్,ఉద్యోగులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి ఘన నివాళి

సూర్యాపేట్ ఆగస్టు 6 నిజం చెపుతా%శీ

%సూర్యాపేట :తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్టం సాధించాలనే సంకల్పంతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,మున్సిపల్ డిఈ సత్యరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శశి కుమార్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, గౌస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు మారుపేరు గద్దరన్న

సూర్యాపేట ఆగస్టు 6 నిజం చెపుతా%శీ

%గద్దరన్న ప్రజా ఉద్యమాలకు కేరాఫ్ గా నిలిచారని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ న్యాయవాది ఎల్ భద్రయ్య అన్నారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ రోజు సూర్యాపేట పట్టణంలో పూలే విగ్రహం దగ్గర గద్దర్ ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తన పాట రూపంలో వ్యక్తపరుస్తూ వాటి పరిష్కారాన్ని కూడా గద్దర్ ఆ పాటలోనే సూచించేవాడు అన్నారు. ఇంజనీరింగ్ చదువును, బ్యాంకు ఉద్యోగాన్ని వదులుకొని ప్రజా పోరాటాల బాట పట్టిన గొప్ప త్యాగం ఆయనది అన్నారు. సూటు, బూటు వదిలి గోచి గొంగడి కట్టి పాటలు పాడి ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. పాటనై వస్తున్నానమ్మో అంటూ ప్రతి పల్లెను పలకరించాడు అన్నారు. సిరిమల్లె చెట్టుకింద లచ్చువమ్మో అంటూ ప్రతి తల్లిని మందలించాడు అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది తళ్లమళ్ళ హసేన్, రేపాక లింగయ్య, కె యోగానంద్, షేక్ ఉమర్, చర్లపల్లి వెంకటయ్య, బరపటి క్రాంతికుమార్,నారబోయిన వెంకట్ యాదవ్,అబ్దుల్ కరీం, దరావత్ నాగేందర్ నాయక్, చామకూరి నర్సయ్య, మైల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్ ప్రకటనను స్వాగతిస్తున్నాం.

తుర్కపల్లి, ఆగష్టు 06(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని రిజర్వాయర్ను ఏ ఒక్క రైతుకు గ్రామ ప్రజలకు నష్టం వాటిల్లకుండా నిర్మాణం చేపడతామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే ప్రకటనను స్వాగతిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా నిర్మించే రిజర్వాయర్ వల్ల సుమారు వెయ్యి ఎకరాల భూమిని నష్టం వాటిల్లుతుందని భూమి కోల్పోయే బాధిత రైతులకు భూమికి భూమి అందించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, మాజీ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గుంటుపల్లి సత్తయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జిన్నా రజిత, గుగులోతు పకీర, వల్లపు భగవంతు, కాశిపోయిన పెద్దలు, నాగారం అంజయ్య, రుద్ర పండు, దాసరి బాలయ్య, సిలువేరు స్వరూప, గుజ్జుక మైపాల్, బత్తుల కుమారస్వామి, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థినుల ప్రతిభ





శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం రూరల్ : ఈనెల 4వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో "జపాన్ కరాటే షోటోఖాన్ అకాడమీ" వారు నిర్వహించిన 11వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కటాస్ ఈవెంట్ నందు సత్య సాయి జిల్లా హిందూపురంలోని %చీ. ూ. ూ. =%. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అర్చిత, హేమ, పవిత్ర మరియు భారతి, బంగారు పతకాలు సాధించారు గెలుపొందిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ %ణతీ వీ%.ప్రగతి, %ూ.ణ%. విజయ లక్ష్మి , కరాటే మాస్టర్ %ూ%.రామచంద్ర మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ఎస్ఎఫ్ఐ 6వ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి**




సత్య సాయి జిల్లా, హిందూపురం రూరల్ : ఆగస్టు 9 10 తేదీలలో సత్యసాయి జిల్లా కొత్త చెరువు మండలంలో నిర్వహించనున్న ఆరవ ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి పిలుపునిచ్చారు... హిందూపురం పట్టణంలో స్థానిక కళాశాల బీసీ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాల కరపత్రాలు వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 117, 77 లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మూసివేసిన సంక్షేమ హాస్టల్స్ ని వెంటనే తిరిగి ప్రారంభించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లో పెండింగ్ మెస్ కాస్మోటిక్ చార్జింగ్ విడుదల చేయాలని హాస్టల్స్ లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హాయాంలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయిన ప్రభుత్వ విద్యారంగాన్ని కాయపాడాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం రాబోవు రోజుల్లో పోరాటాలు చేసేందుకు ఆగస్టు 9 10 తేదీలలో కొత్తచెరువు మండలంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్ తరుణ్ జస్వంత్ పవన్ సుభాష్ రంగా ఫక్రుద్దీన్ గురు జై చంద్ర మహేష్ హుస్సేన్ ప్రదీప్ నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ మూడో విడత కౌన్సెలింగ్ కు దరఖాస్తుల స్వీకరణ

### ఈనెల 26 తేదీ వరకు గడువు, 29న కౌన్సిలింగ్

పోడూరు, ఆగస్టు 6,నిజం న్యూస్ ప్రతినిధి.

ఆచంటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ ) నందు 2024-2025 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్లుకు మూడో విడత కౌన్సిలింగ్ ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. విద్యార్థులు ధ్రువపత్రాల నకళ్ళను స్వయంగా కాలేజీలో ఈనెల 26 సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని ఆయన సూచించారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు కౌన్సిలింగ్ జరుగుతుందని, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 94901 11002 నంబర్కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శిథిలావస్థకు చేరి..ప్రమాదకరంగా మారి



- ఆర్ అండ్ బి పెడపాడు వాగు బ్రిడ్జిలు

ఏలూరు ఆగస్టు 6 (నిజం పత్రిక ప్రతినిధి): దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కొత్తూరు నుండి పెదపాడు మీదుగా హనుమాన్ జంక్షన్ కు వెళ్లే రహదారులు భవనాల శాఖ కు చెందిన మూడు వాగు బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. తరచూ భారీ వాహనాలు ఏలూరు నుండి కొత్తూరు మీదుగా హనుమాన్ జంక్షన్ చేదుతుంటాయి. ప్రధానంగా కొత్తూరు, రామచంద్రపురం, పెదపాడు, నాయుడు గూడెం, కొల్లేరు లంక గ్రామాలైన గుడిపాడు, గోగుంట, వసంతవాడ తదితర గ్రామాల నుండి చాపల రోడ్డుతో భారీ వాహనాలు,ఆయా గ్రామాల ప్రజలు ఈ వంతెన మీదుగానే రాకపోకలు సాగిస్తారు రహదారులు భవనాల శాఖ ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన కైకలూరు నుండి కొత్తూరు మీదుగా హనుమాన్ జంక్షన్ వరకు వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన రహదారి విస్తరణ, నిర్మాణ పనులు గుత్తేదారులకు బిల్లులు చెల్లించని కారణంగా మధ్యలో నిలిచిపోయాయి. దీంతో తోటగూడెం నుండి జంక్షన్ వరకు రహదారి కోతుల మయంగా మారి ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఈ రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## మలుపులు.. ప్రమాదాల పిలుపులు



ఏలూరు ఆగస్టు 6 (నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు మండలం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల్లో ఉన్న మలుపులు ప్రమాదాలకు కారణంగా మారాయి. యూ టర్న్, శ్రీ టర్న్ వంటి ప్రదేశాల వద్ద ప్రమాద సూచికలు లేక ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పాత ముప్పర్రు నుండి పెదపాడు వెళ్లే రహదారిలో కొత్తూరు జంక్షన్ వద్ద ఉన్న ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మలుపులు ప్రమాదకరంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రదేశంలో ప్రమాదకరంగా సి ఆకారంలో ఉన్న మలుపు వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడి శతకాత్రులు అవుతున్నారు. దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు పెదపాడు జంక్షన్ వద్ద ఆగి ఇటువైపు వెళ్ళాలో తెలియక తమ వాహనాలను ఆపి స్థానికులను అడిగి ప్రయాణం ముందుకు సాగిస్తున్నారు. ఇరుకు వంటి నల్ల వద్ద సూచికలు లేక ఎదురుగా వచ్చే వాహనాలు బ్రిడ్జిల మధ్యలో చిక్కుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. మలుపుల వద్ద ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

- మలుపుల వద్ద రక్షణ చర్యలు చేపడతాం : రహదారులు భవనాల శాఖ పరిధిలో రోడ్లపై మలుపులు సరిచేయడానికి చర్యలు చేపడతామని ర.భ శాఖ పెదపాడు మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషు కుమార్ తెలిపారు. మలుపులు సరి చేయడానికి అవసరమైన భూ సేకరణ చేశామని, అయితే రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో వివాదం న్యాయస్థానం పరిధిలో ఉందని, అంతవరకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ఆ ప్రాంతంలో చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రమాదాల నివారణకు వేగనిరోధక (ఫీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేస్తామన్నారు.

## హెూటళ్లు, రెస్టారెంట్ లో శుభ్రత, నాణ్యత లేకపోతే కఠిన చర్యలు - ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య




టి షాప్ నుంచి రెస్టారెంట్ వరకు నడిపే వారికి లైసెన్సు లు తప్పనిసారి లి

పార్వతీపురం ఆగస్టు 6, ( నిజం చెపుతాం ప్రతినిధి) :

పార్వతీపురం మన్యం జిల్లాలోని పట్టణాల్లో ఉన్న హెూటళ్లు, రెస్టారెంట్ లు, టిఫిన్ సెంటర్ లు ను ఆకస్మిక తనిఖీలు చేపడుతోన్న ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య. నిబంధనలను పాటించని వారికి నోటీసులు జారీ చేస్తుంది. పార్వతీపురం మున్సిపల్ పరిధిలో ఉన్న హెూటల్స్, ఫుట్ పాత్ టిఫిన్ షాప్ లు, న్యూడిల్స్, పానీ పూరి, చికెన్ షాపులు, బేకరీల లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. హెూటళు , టిఫిన్ సెంటర్ లు, నూడిల్స్, బేకరీ షాప్ ల యజమానులు శుభ్రత పాటించాలని నాణ్యమైన వంట సరుకులను వాడాలని, ప్లాస్టిక్ కవర్ ప్యాకింగ్ లు చేయకూడదని, వంటగదిలో పరిశుభ్రత పాటించాలని హెచ్చరించారు. నిబంధనలను పాటించని వంటి హెూటళ్లపై కేసు నమోదు చేసి లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని నిబంధనలను అతిక్రమిస్తే గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆహార పదార్థాల తయారీకి, కస్టమర్స్ తాగే నీటిని శుభ్రమైన నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఫ్రిజ్లో నిల్వ చేసిన ఆహార పదార్థాలు ను వేడి చేసి వినియోగదారులకు ఇవ్వకూడదని హెచ్చరించారు. లైసెన్సు లు తీసుకొని వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## శ్రీ వీరభద్ర స్వామి అమ్మవారి హుండీ లెక్కింపు రూ.51,49,050-00/- ఆదాయం



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,06: కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలోని మొక్కుబడి వచ్చిన కానుకలను హుండీల విప్పి పైకం లెక్కింపు నిర్వహించడం జరిగింది.దేవదాయ శాఖ పర్యవేక్షణలో ఈఓ సత్యనారాయణ సమక్షంలో హుండీ కానుక లెక్కింపు తేదీ,6-8-2024 నుండి 5-8-2024 వరకు వచ్చిన శ్రీ వీరభద్రస్వామి హుండీ లెక్కింపు ఆదాయం రూ. 38,75,717-00/- లెక్కింపు చేయడం జరిగింది. అమ్మవారి హుండీ లెక్కింపు ఆదాయం రూ.12,73,333-00/- పైకం లెక్కింపు చేయగా వీరభద్ర స్వామి అమ్మవారి మొత్తం ఆదాయం రూ.51,49,050-00/-రూపాయలు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## గిరిజన పోడు భూముల సమస్యను పరిష్కరించాలి

**- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన ఎన్ టివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్**



స్టేట్ బ్యూరో ఆగస్టు 06 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వారి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్,ఈ సందర్భంగా ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో నెలకొన్న పోడు భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, జిల్లాలోని ఏజెన్సీ మండలాలలో కొంతమందికి అటవీ హక్కుల భూ పంపిణీ హక్కు పత్రాలు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో కొన్ని లోపాల వల్ల ఆగిపోయిన అటవీ భూపట్టాలను వెంటనే పేద గిరిజన రైతులకు అందించి మరియు ఏజెన్సీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా కృషి చేయాలని వారు మంత్రిగారిని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కారం చేసే దిశగా మరియు ఏజెన్సీ చట్టాలను అమలుపరిచే విధంగా సంబంధించిన శాఖ అధికారులను ఆదేశిస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే : తోట లక్ష్మీకాంతరవ్**



( నిజం న్యూస్ ఆగస్టు 06 జుక్కల్ ఆకాష్ ) జిల్లా : మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామానికి చెందిన పొత్తుకంటివార్ పండరి అనే బాధితుడికి జుక్కల్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరవ్ 54,000 రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేద కుటుంబాలకు ఓ వరం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాయిబాబా , అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 06(నిజం చెపుతాం) తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులో గల ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన లి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని దారాపోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం కౌన్సిలర్ విటల్, కో ఆప్షన్ సభ్యులు లాయల్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షుడు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్లొంద, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, సిర్గాపూర్ మాజీ వైస్ ఎంపీపీ యాదవరావు పటేల్, కో ఆప్షన్ సభ్యులు సలీం, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు రాజు, బలరాం, అబ్బు, సంతోష్ కురుమ, మచ్చేందర్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## ప్రాణవాయువు నందించే మొక్కలు నాటాలి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 06 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-అమనగల్ మండలం పరిధిలోని చింతలపల్లి గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన ప్రాణవాయువు,ఆక్సిజన్ పొందడానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచాలనీ,పర్యావరణం కలుషితం కాకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్త వహించాలని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల ఎంపీడీఓ కుసుమ, మాధురి,ఎం.ఆర్.ఓ లలిత,ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ రాఘవేందర్,యం.పి.ఓ మాధవి,ఎ.పి.ఓ మాధవరెడ్డి,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ లు శరత్.వాగ్దేవి,ఎ.పి.యం వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి,ఆర్.ఐ చెన్నకేశవులు, లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి మొక్కలు నాటారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటడమే కాదు నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని అన్నారు.హరితవనాలు ఎంతో అవసరమని,వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు,అటవీశాఖ అధికారులే కాకుండా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్,యట. నర్సింహ, విజయ్,అధ్యక్షులు జగన్,మనయ్య,నాయకులు కేశవులు,వంగడ్లి,రామలు,విజయ్ రాథోడ్,బాబా,శ్రీను,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ,ఖాదర్,మల్లేష్,ఫారీద్, అఫ్రోజ్, మల్లయ్య,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మార్చాల ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**- మరుగుదొడ్లకు శంకుస్థాపన చేసి భవనం అసంపూర్తిగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.**
**- తక్షణమే అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని డిమాండ్.**



కల్వకుర్తి మండలం మార్చాల ఆగస్ట్ 06 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థిని,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.అపరిశుభ్ర వాతావరణం, అసంపూర్తి పనులు, అసౌకర్యాల నడుమ పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి.ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్వహణ శాపంగా మారింది.మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరిన సమయంలో కొత్త మరుగుదొడ్లకు శంకుస్థాపన చేసి భవనం అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పాలవుతున్నారు. పాఠశాలలో మంచినీటి వసతి లేక నిర్మాణంలో ఉన్న రెండు ట్యాంకులు, నల్లాలు సైతం శిథిలావస్థకు చేరిపోయాయి, ఆవరణలో ఆడుకునేందుకు విద్యార్థులకు సరైన వసతులు సామాగ్రి లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యాశాఖకు సంబంధించిన ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల తో పాటు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 06(నిజం చెపుతాం) కల్హేర్ మండలం మిరా?న్ పేట్ గ్రామానికి చెందిన నీరుడి మానెమ్మ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి 27,000 రూపాయల చెక్కును లి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి లి వారి ఇంటికి వెళ్లి అందజేశారు వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మౌలానా, ఉపాధ్యక్షులు భీమయ్య, నాయకులు విటల్, నాందేవ్, లక్ష్మయ్య, షఫీ, రాములు, అంజయ్య, జైపాల్, నీరుడి రాములు తదితరులు ఉన్నారు.

## రైతు బీమాకు మరో రెండు రోజులు గడువు పెంపు - వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 06 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- రైతు భీమా 2024-25 పాలసీ సంవత్సరం ఇంతకు ముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నది. కావున రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.నియమ నిబంధనలు : రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.వయస్సు పక్కాగా ఆధార్ కార్డ్ ప్రకారమే తీసుకుంటారు. అందులో ఎలా ఉంటే అదే ప్రామాణికం.ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే భీమాకు అవకాశం ఉంటుంది.రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఏ.ఈ.ఓ కి అందజేయాలి.1. పట్టాదారు పాసుపుస్తకం.2. నామినేషన్ ఫామ్ లేదా దరఖాస్తు ఫారం. 3. పట్టాదారు ఆధార్ కార్డు. 4. నామిని ఆధార్ కార్డు ఇప్పుడు మీరు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు భీమా చేసుకోవడానికి అవకాశం ఉండదు.

## పేటలో అట్టహాసంగా స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు06(నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీ అట్టహాసంగా కొనసాగి%శీ%ది. ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ర్యాలీని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయ%శీ% నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సెంటర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. అంతకు ముందు ర్యాలీని ప్రారంభించిన స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయా%శీ%క్ మిత్తల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఇంజనీర్ మహేష్ , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ జి, ఆర్ ఐ అజీమ్, కౌన్సిలర్లు మహమ్మద్ సలీం, జొన్నల అనిత, బండి రాజేశ్వరి, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్డులో ఆగిపోయిన ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్

( నిజం న్యూస్ ) ఉప్పల్ రింగ్ రోడ్ లోని స్కైవాక్ లిఫ్ట్ నంబర్ ఫోర్ వరంగల్ బస్ స్టాప్ ముందు ఉన్న లిమిట్ ఒక్కసారి ఆగిపోవడంతో లిఫ్ట్ లో కళాశాల విద్యార్థులు గంటపాటు లిఫ్ట్ లో ఉండిపోవడంతో అగ్నిమాపక సిబ్బంది ఉప్పల్ ఫౌండేషన్ వచ్చి లిఫ్ట్ ఓపెన్ చేసి విద్యార్థులకు బయటకు పంపించారు,



## కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి - అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06, (నిజం చెబుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అమలు చేయాలనీ సూచించారు.

## ముప్కాల్ లో ఘనంగా జయశంకర్ జయంతి



జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06, (నిజం చెపుతాం):-ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి స్రవంతి హాజరై మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువు అన్నారు. తెలంగరాణ వాదాన్ని బలంగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06, (నిజం చెబుతాం)**:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 06, (నిజం చెబుతాం)**:-నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ చౌరస్తాలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ప్రతేక తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అని, మన మధ్య లేకపోయినా యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.

**కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్టు 06 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం )**: తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఒకరిని ఆశించడం కాదు ఇక్కడి ప్రజలే శాసించే తెలంగాణ కావాలి అన్న జయశంకర్ సార్ మాటలు స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దసారు కోరుకున్న విధంగా తెలంగాణ ప్రజాస్వామ్యత సాంస్కృతిక ప్రజా ప్రభుత్వం నడుస్తుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి,మల్లెకిడి అంబాజీ, మాజీ ఉప సర్పంచులు బి నర్సింలు, ఎం. ఏ.అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్ నాయకులు సి వెంకటరెడ్డి, పి అశోక్ బాబు, తిరుమణి కృష్ణయ్య గౌడ్, ఐల్ శ్రీనివాస్ గౌడ్, పులిజాల విష్ణు, వద్దే రాజు, టి భాస్కర్ ,పి వేణు , జి రవి, బి నర్సింలు, ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.



**కామారెడ్డి జిల్లా/ నిజాంసాగర్ (నిజం చెపుతాం న్యూస్) ఆగస్టు 6**




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని బంజేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ... ఆయన చేసిన పోరాట సాధనం మరువలేనిది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భీమ్ రావు, అనిస్ పటేల్, మహమ్మద్ హజరుద్దీన్, యేసయ్య, లాల్ సింగ్, రాము రాథోడ్, గాండ్ల ప్రవీణ్, వద్దే రమేష్, గాండ్ల రమేష్, కరోబార్ సాయిలు, బాబుమియా , తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సారు జయంతి వేడుకలు



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ జయ%శీ%తి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేయర్ బంగి అనిల్ కుమార్ ,కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్, పూల మాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ , నాయకులు కల్వల సంజీవ్ , పొన్నం లక్ష్మణ్ గౌడ్ , సెక్రెటరీ రాజు , మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , సూపరింటెండెంట్ మనోహర్ , నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్.తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఈరోజు రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను ఆర్పించారు.ఈ సందర్భంగా.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు మాట్లాడుతూ..... సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం డీసీపీ అడ్మిన్ సిబ్బంది కి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ అశోక్ కుమార్,పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిపిఓ సిబ్బంది , వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎన్టిపిసి వ్యాపారి మృతి



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, ఎన్టిపిసి రాజీవ్ రహదారి సోలార్ ప్లాంట్ సమీపంలో.. రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్టిపిసి వాణి లేడీస్ ఎంపోరియం, అన్నపూర్ణ కాలనీకి చెందిన ఆకుల సత్యనారాయణ వ్యాపారి మృతి. స్కూటీ మీద ఎన్టిపిసి వైపుకు వస్తున్న వ్యక్తిని వెనుక నుండి కారు స్పీడ్ గా ఢీకొట్టడంతో.. సత్యనారాయణ మృతి చెందాడు.

# రామగుండం నగరంలో.. పలు రెస్టారెంట్లను సీజ్ చేసిన నగరపాలక అధికారులు







రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేని, రెండు రెస్టారెంట్ లను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు సోమవారం సీజ్ చేశారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని శాన్వీ ఫుడ్ లాంజ్ , ఎన్ టి పీ సి లోని సా%శీ%ప్రదాయ రెస్టారెంట్ లు గత కొన్ని నెలలుగా చెల్లుబాటులో ఉన్న, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకున్నప్పటికీ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయం గమనించి నగర పాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీస్ లకు సదరు రెస్టారెంట్ల నిర్వాహకుల నుండి స్పందన రాకపోవడం తో కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తెలిపారు.

# గ్రామాల్లో " స్వచ్ఛదనం - పచ్చదనం" అందరి సామాజిక బాధ్యత

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 6,( నిజం న్యూస్)గ్రామాల్లో స్వచ్ఛదనం - పచ్చదనం" అందరి సామాజిక బాధ్యతన్నారు, జిల్లా కలెక్టర్ సోమవారం కురవి మండలం నేరేడ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం (ఐదు రోజుల) కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ఐదు రోజుల స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పూర్తిగా విజయవంతం చేయడానికి మండలానికి ప్రత్యేక అధికారి చొప్పున నియమించి, గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శి విద్య వైద్య సంబంధిత శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ఒక మహా ఉద్యమంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు, గ్రామాలలో పచ్చదనం ప్రకృతి ధనం, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు, రోడ్లపై చెత్త వేయకు పర్యావరణన్ని పాడు చేయకు, అనే స్లొగన్స్ తో పిల్లల్లో అవగాహన కల్పించడం ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు,గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అవగాహన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు,గ్రామాలలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన న్యూట్రీషియన్ ఫుడ్ అందించేందుకు పక్కా చర్యలు తీసుకుంటున్నామని, శ్యామ్, మ్యామ్, నార్మల్ గా తీసుకువచ్చేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన సూచించారు, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మరింత ఆరోగ్యంగా గ్రామాలు ఉంటాయని గ్రామాల్లో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చాని, దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రంగా చేసుకోవాలని, ప్లాస్టిక్ డ్రమ్స్, టైర్లు, చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త వహించాలని అన్నారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా సైడ్ కాలువలు పరిశుభ్రం చేయించాలని, వాటర్ లీకేజ్ ఉంటే సరి చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ షెడ్యూల్ ప్రకారం చేయించాలని, ఆయన ఆదేశించారు, అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్, ను తనిఖీ చేసి తడిచెత్త పొడి చెత్త వేరుచేసి సెగ్రిగేషన్ చేయాలన్నారు,తెలంగాణ మోడల్ స్కూల్,ను ఆకస్మికంగా తనిఖీ చేసి క్లాస్ రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించి పిల్లలతో మాట్లాడారు, పిల్లలకు రుచికరమైన భోజనాలు అందించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు,గ్రామీణ వైద్యశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ పరిధిలో అందిస్తున్న వైద్య సేవల గురించి రికార్డులను పరిశీలించారు. ఏమైనా విష జ్వరాలు వచ్చాయా వైద్య చికిత్సలు అందించారా అనే వివరాలను స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఝాన్సీ ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు,స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళిక యాక్షన్ ప్లాన్తో ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహ స్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ యుగేందర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో.. 12వ, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గంలోని, పాలకుర్తి మండలం తక్కళ్లపెల్లి మరియు బసంత్ నగర్ గ్రామాల్లో.. మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ 12వ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది.అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ..మక్కాన్ సింగ్ సేవాసమితి ద్వారా, ఇప్పటి వరకు 12గ్రామాల్లో ఉచితంగా కుట్టు మిషన్ తరగతులు ప్రారంభించి మహిళలకి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.రామగుండం నియోజకవర్గం లోని ప్రతి మహిళ స్వయం ఉపాధి కలిగి ఉండాలి అని అందుకోసమే మక్కాన్ సింగ్ సేవ సమితి ద్వారా.. ప్రతి మహిళకి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం. అదే క్రమంలో ఈ రోజు పాలకుర్తి మండలం తక్కళ్లపెల్లి, బసంత్ నగర్ గ్రామాల్లో.. ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి మహిళ వినియోగించుకోవాలని స్వయం ఉపాధి పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు మరియు భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా గాయకుడు ప్రథమ వర్ధంతి గద్దర్ చిత్రపటానికి ఘన నివాళులు

**- ప్రజా యుద్ధనౌక గద్దర్ స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకోవాలి.**

**- దళిత గిరిజనుల ఉద్యమాలకు స్ఫూర్తిదాత,సామాజిక ఉద్యమ నేత గుగులోత్ కిషన్ నాయక్.**



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 06:పాటకు పోరాటం నేర్పి,తన గళాన్ని తూటగా మార్చి,అన్యాయంపై ఎక్కుపెట్టిన,ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు.సాంస్కృతిక విప్లవ యోధుడు,పాటల యుగానికి పతాక,మానవతామూర్తి,పాటతో,మాటతో,నాట్యంతో ప్రజల హృదయాలను కొల్లగొట్టిన సామాజిక విప్లవ కారుడు యుద్ధ నౌక గద్దర్ స్ఫూర్తినే అందరూ ఆదర్శంగా తీసుకోవాలని,సామాజిక ఉద్యమ నేత గూగులోతు కిషన్ నాయక్ అన్నారు.మంగళవారం కురవి మండల కేంద్రంలోని సామాజిక ఉద్యమ నేత గూగులోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గుడి సెంటర్లో ప్రథమ వర్ధంతి వేడుకలు నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ గుండె చప్పుడై జన హృదయాలను తన పాటలతో మాటలతో ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరి మేలుకొలిపిన మహానుభావుడు అని కొనియాడారు.తెలంగాణ తల్లి హృదయ వేదనను పలికించిన.మహా ఘనుడు పాలక వర్గాల గుండెల్లో సింహ స్వప్నమై గర్జించినవాడు,అడవిలోని ఆదివాసీల వేదనను డప్పుమీద పలికించిన వీరబాహుడు పేర్కొన్నారు.దళితుల రక్త బిందువుల నుంచి దళిత పులుల వీరగాథలను వినిపించి దళిత పోరాటానికి డప్పులు మోగించిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న అమరహై...అంటూ నినాదాలతో ఆయన చిత్రపటానికి ఘన నివాళులను అర్పించారు.ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్,తెలంగాణ ఉద్యమకారుడు కిన్నెర మల్లయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్, గిరిజన సంఘం నాయకుడు గూగులోతు మంగీలాల్,బానోత్ లాలు నాయక్, కిరణ్, మందుల శ్రీను,అంతోటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ధన మైసమ్మ గుడి లోపలికి దళితులకు ప్రవేశమును నిషేధించిన గుండ నాగరాజు పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- సంఘీ ఏలేందర్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి**



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 6 నిజం న్యూస్ వరంగల్ నగర నడి బొడ్డున శివనగర్ 34 డివిజన్ మెట్ల బావి వద్ద ఉన్న దన మైసమ్మ దేవాలయంలోకి దళితులు ప్రవేశిస్తే మైలు పడుతుంది అనే విషయం మా తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి దృష్టికి రాగా మేము వెళ్లి ఆలయ అధ్యక్షులు బాబు ను వివరణ కోరగా వాస్తవమే అని తెలపడం జరిగింది కావున కుల దురంకారం మదంతో దళితులకు ప్రవేశంలో నిషేధించిన ఆలయ ప్రధాన కార్యదర్శి గుండె నాగరాజ్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలంటూ స్థానిక మిస్ కాల్ పోలీస్ స్టేషన్ లో నాగరాజు పైన ఫిర్యాదు చేయడం జరిగింది. నాగరాజును నగర బహిష్కరణ చేయాలని లేకుంటే తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాగరాజు ఇంటి ముందు చావు డబ్బులతో ఇల్లును ముట్టడికి తీస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడమైనదని సంఘీ ఎలేందర్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మంద నవీన్ ఠాగూర్ సునీత సంధ్య సుమలత వేల్పుగొండ నర్సింగ్ పోలేపాక రాము వనం మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యల పరిష్కారం

**- సమస్యలతో డీసీపీ కార్యాలయానికి వచ్చిన భాదితులకు భరోసా కల్పించన డీసీపీ ఏ. భాస్కర్**



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు ఈ రోజు ఎగ్గడి భాస్కర్, మంచిర్యాల డిసిపి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమము నిర్వహించినారు. ఇందులో 15 మంది ఫిర్యాదిదారులు తమయొక్క ఫిర్యాదులను డిసిపికి సమర్పించగా.. తగు చర్యల కొరకు సంబంధిత అధికారులకు అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిసిపి గారు మాట్లాడుతూ... బాధితులు ఎవరైనా తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ఫిర్యాదు చేయుటకు రావచ్చునని తెలిపారు. అదేవిధంగా బాధితుల సమస్యలకు తెలుసుకుని చట్ట పరిధిలో తగు పరిష్కార మార్గాన్ని సూచించుటకు ప్రయత్నిస్తామని అన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. మండలంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. పుట్టుక మీది,చావు మీది, బతుకంతా తెలంగాణది అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధార బోసిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అని ఎమ్మెల్యే అన్నారు.

# ఆ మహనీయుడు అందరికీ స్ఫూర్తి

**- తెలంగాణ ఉద్యమంలో చురుకైన వ్యక్తి ఆ మహనీయుడు : కలెక్టర్**

**- ఆయనే అందరికీ స్ఫూర్తిగా నిలిచారు : అడిషనల్ కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు 6: తెలంగాణ ప్రజానీకానికి నిలువెత్తు నిదర్శనం ప్రొఫెసర్ జయశంకర్ అని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన తెలంగాణ కోసం చేసిన కృషి, త్యాగాన్ని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్మరించుకున్నారు. కలెక్టరేట్ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలిదశ నుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వారు అందించిన పోరాట స్ఫూర్తిని ఆయన కొనియాడారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి వేడుకలు




వరంగల్ ప్రతినిధి ఆగస్టు 6 నిజం న్యూస్ రంగసాయిపేట తెలంగాణ భావితరాలకు స్ఫూర్తిదాత మన జయశంకరుడు తెలంగాణ సిద్ధాంతకక్క ప్రొఫెసర్ జయశంకర్ 9వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలను సమర్పించిన స్థానిక తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేయు జేఏసీ చైర్మన్ ఉద్యమ నాయకులు కత్తెరపల్లి దామోదర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చిన్ననాటి నుండి సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా భారతీయ తత్వవేత్తగా సామాజిక కార్యకర్తగా తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రఖ్యాతి ఈ కార్యక్రమంలో గాంచినటువంటి గొప్ప మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు యాడాల జగదీష్ మేకల సూరయ్య భూ%శీ%పల్లి జయశంకర్ వంగపల్లి సదానందం తేలు రాకేష్ జోరిక సదానందం కళ్ళకుట్ల క్రాంతి కుమార్ ఇల్లందుల రవి మైదం శేఖర్ తదితరులు పాల్గొన్నారు



**చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ )**చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో. విద్యారంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండే%శీ% కరుణాకర్ రెడ్డి. జక్కుల జగదీశ్వర్ .మేడి రమేష్ గౌడ్. కృష్ణమోహన్ ..వల్ల వేణు ,గణేషు . వైనాల రాజు.,బద్రు, బాలరాజు వీరాచారి, కుమారు రమేష .కవిత ,రోజా రాణి, స్వప్న, స్రవంతి. కవిత.తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో.. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. మంగళవారం రోజున స్థానిక స్వతంత్రచౌక్ లో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ.. జయశంకర్ సార్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది తెలంగాణ కోసం అమరుడైనటువంటి శ్రీకాంత్ ఆచారి స్వర్ణకారుడు మృతి చెందారు తెలంగాణ వచ్చినాక కూడా వారి కుటుంబానికి ఎలాంటి న్యాయం చేయలేదని వారు అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా డివిజన్లో రోడ్లు డ్రైనేజీ అనేక కార్యక్రమాలు కార్యక్రమంలో భాగంగా స్వతంత్రచౌక్ లో ప్రొఫెసర్ కోదండరాం సార్ విగ్రహాన్ని కూడా త్వరలో ప్రతిశిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామగుండం నగరపాలక సంస్థ మేయర్ ,స్వర్ణకార సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు . పాల్గొన్నారు

# గ్రామంలో గుడుంబా స్థావరాలపై అకస్మాత్తు దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల%శీ% లోని పలు గ్రామాలలో సిఐ. ఆర్.నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుడుంబా మరియు గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలలో గుడుంబా స్థావరలపై దాడులు నిర్వహించగా,కోనాపురం గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై ఆర్ రాజన్న మాట్లాడుతూ:మండలంలో గంజాయి మరియు గుడుంబా నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కోనాపురం గ్రామంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడుంబా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకుందామని, చేయి చేయి కలిపి నాటు సారని అరికట్టాలని, గ్రామంలో గుడుంబా విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఆర్. రాజన్న, హెడ్ కానిస్టేబుల్ ఎండి వజిత్, స్వర్ణలత, నాగరాజు, వినోద్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



చెన్నారావు పేట రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం అక్కల్చేడ లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో. విద్యారంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలొ ప్రధానోపాధ్యాయులు విజేందర్ అంగన్ వాడి టీచర్ స్వరూప, ఆయా జ్యోతి , మహిళసంఘం అధ్యక్షులు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ )**



చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎడ్ల నారాయణరెడ్డి వారి తండ్రి ఎడ్ల నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాటరీలు బహుకరించారు. పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ:ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జీవిత చరిత్ర నేటితరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని,తెలంగాణ ఆవిర్భంలోనూ కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి అని, తనను తెలంగాణ సిద్ధాంతకర్తగా కూడా గుర్తింపు పొందాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వట్టిపల్లి రమ, చిలివేరు చిరంజీవి, ఎడ్ల మధుసుదన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు 6: జయశంకర్ భూపాలపల్లి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమార్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లాలోని ఆయన విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటులో జయశంకర్ సార్ పాత్ర కీలకమని ఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం తండ ధర్మారం స్పెషల్ ఆఫీసర్- ప్రవీణ్**



మహబూబాబాద్ బ్యూరో (నిజం న్యూస్) మరిపెడ మండల పరిధిలోని తండ ధర్మారం గ్రామ పంచాయితీ అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ మాట్లాడుతూ పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రుపాలు తాగించడం వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, అంటే తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అని, జీవితాంతం అనేక వ్యాధుల నుండి కాపాడుతుందని, అంతేకాక తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయన్నారు.ప్రపంచంలో తల్లి పాలకు ప్రత్యామ్నాయం లేదని తల్లిపాలు అత్యంత విశిష్టమైనవని, బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమన్నారు. పిల్లలకు విద్యాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , పంచాయతీ కార్యదర్శి విజయ, అంగన్వాడీ టీచర్లు బి. సుశీల, ఏ. నాగచంద్ర, డి. రోజా, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఫౌండేషన్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- చిడెం సాయి ప్రకాష్ మరియు మండల సీనియర్ పాత్రికేయులు నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లిలో రక్త దాన శిభిరం.**



వెంకటాపురం (నూగూరు)ఆగష్టు/06 ఈ సందర్భంగా మండల సీనియర్ పాత్రికేయుల సంఘం అధ్యక్షులు బిక్షం, కార్యదర్శి శేఖర్ వారు మాట్లాడుతూ.. రక్తహీనతతో బాధపడే చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, ప్రమాదాలకు గురైన వ్యక్తులకు రక్తం సకాలంలో అందలేక అనేక ప్రాణాలు కోల్పోతున్నారు అనే సదుద్దేశంతో మండల కేంద్రంలోని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. చిడెం సాయి ప్రకాష్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండల సీనియర్ పాత్రికేయుల ప్రత్యేక దృష్టి పెట్టి ,అన్ని దానాల కంటే రక్తదానం ఎంతో గొప్పదని సాటి మనిషి ప్రాణాలను కాపాడుతుందని గ్రహించి మండలంలో ప్రథమంగా రక్తదానం నిర్వహించడంతో అనుకున్న దాని కంటే రెట్టింపుగా యువకులు అధికారులు ఉద్యోగులు సైతం ముందుకు వచ్చి సుమారుగా నాలుగు పదుల సంఖ్యలో రక్తదానాన్ని ఇచ్చారు మండల వ్యాప్తంగా ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, టీచర్లు, వ్యాపారులు, గ్రామీణ వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, పాత్రికేయులు సైతం రక్తం దానంతో మండల ప్రజల్ని చైతన్యవంతులుగా చేశారు.ఏదేమైనా ప్రథమంగా మండల కేంద్రంలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై రతిష్ ప్రభుత్వ వైద్యులు రేవంత్, ఎమ్మార్వో శకుంతల,ఎంపీడీవో దీరావత్ శ్రీను, ఎంపీఓ బత్తిని శ్రీనివాసరావు, హెచ్ఎం శాంతయ్య, ప్రకృతి ప్రేమికుడు పాషా, గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు నయుం, మాజీ ఎంపీపీ పాపారావు, ఎర్రయ్య, పాత్రికేయులు గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్.6,( నిజం న్యూస్).స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ మొక్కలు నాటటం వార్డు ప్రజలకు స్వచ్ఛదనం - పచ్చదనం గురించి వివరించటం, కాలానుగున వ్యాధుల గురించి వివరించి చెప్పటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బస్తీ దావకాన వైద్యాధికారి డాక్టర్ శివ, ఇంద్రానగర్ సబ్ సెంటర్ పిడిఎంఓ డాక్టర్ నర్మదా, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, వార్డు కౌన్సిలర్ స్వాతి శంకర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు శ్రీనివాస్, రామకృష్ణ, వార్డు ఆఫీసర్ జ్యోతి, బిల్ కలెక్టర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, ఆర్పి, సిస్టర్లు, ఆశాలు ప్రజలు పాల్గొనడం జరిగినది.జామండ్లపల్లి సబ్ సెంటర్లో మొక్కలు నాటడం, అక్కడున్న ప్రజలకు కాలానుగున వ్యాధుల గురించి వివరించటం జరిగినది. అలాగే ఆ సబ్ సెంటర్ కింద ఉన్న గడ్డి గూడెం తండకు వెళ్లి అక్కడ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, ప్రజలకు, ఆశా కార్యకర్తకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది, వీరి వెంట మంగమ్మ సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలిశెట్టి రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసిన ఏసీపీ, ఇన్స్పెక్టర్లకు డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. మంగళవారం రోజున హైదరాబాదులో రామగుండం కమిషనరేట్ పరిధిలో.. పనిచేస్తున్నటువంటి గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్, గతంలో వీరు పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసులలో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించి త్వరితగతికన కేసును పూర్తి సాక్షాధారాలతో కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డిజిపి గౌరవ శ్రీ జితేందర్ ఐపిఎస్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. కేసులకు సంబందించిన వివరాలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేస్తున్న ఎం.రమేష్ గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఇన్స్పెక్టర్గా 2019 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో సి ఆర్ నెంబర్. 293/19 యు/ఎస్ 302 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి, త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. మంచిర్యాల జోన్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కె శశిధర్ రెడ్డి గతంలో కరీంనగర్ కమీషనర్ పరిధి ఎల్ ఎం డి ,పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో 1) సి ఆర్ నెంబర్. 287/22 యు: ఎస్ 302 ఐపిసి, సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినారు.మంచిర్యాల జోన్ శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మోహన్ 2020 సంవత్సరంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో సి ఆర్ నెంబర్, 153/20 యు/ఎస్ 302 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి, మంచిర్యాల జూన్ మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ 2018 సంవత్సరంలో నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో సి ఆర్ నెంబర్, 82/18 యు/ఎస్ 302 ఐపిసి, సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ,త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా.. నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

# విష జ్వరంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



గూడూరు ప్రతినిధి ఆగస్టు 06 (నిజం చెబుతాం) గూడూరు మండలం జగన్నాయకులగూడెం గ్రామానికి చెందిన పెనక వీరయ్య కు నిన్న సాయంత్రం తీవ్ర నొప్పులతో జ్వరం రాగా వెంటనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించగా వారు అక్కడినుండి తీసుకెళ్లే గ్రామంలో మార్గమధ్యలో సుమారు రాత్రి పది గంటల సమయంలో చనిపోవడం జరిగింది. మృతుడికి భార్య కొడుకు కూతురు ఉన్నారు గతంలో ఆర్ఎంపీ వైద్యుడిగా ఆ గ్రామ ప్రజలకు సేవలు అందించారు అలాగే కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు ఇప్పుడు డీలర్ గా పని చేస్తూ మృతి చెందటం చాలా బాధాకరంగా ఉందని గ్రామ ప్రజలు తెలిపారు

# రామగుండం నగరాన్ని వ్యాపార హబ్, మెడికల్ హబ్ గా.. తీర్చిదిద్దడమే మా లక్ష్యం



రామగుండం ఆగస్టు 6, నిజం న్యూస్. రామగుండం నగరాన్ని వ్యాపార హబ్ , మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. డివిజన్ కి రూ 5.00 లక్షలు చొప్పున స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు రూ 80.00 లక్షలతో పదహారు డివిజన్ లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రమేష్ నగర్ సెంటర్ లో మంగళవారం ఆయన శిలా ఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు శ్రీధర్ బాబు , భట్టి విక్రమార్క సహకారంతో నగర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతున్నాయని అన్నారు. రామగుండం నగరంలో రూ 100 కోట్ల పై చిలుకు నిధులతో పనులు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. ఉపాధి కరువై వలస పోయిన వారందరూ తిరిగివచ్చేలా నగరానికి పూర్వ వైభవం తీసుకుబచ్చే%శీ%దుకు ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కార్పొరేటర్లు పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య ,ధరణి స్వరూపా జలపతి , ముస్తఫా మహమ్మద్ , మహంకాళి స్వామి , మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛమైన గాలి పీల్చి ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లు పెంచడమే ఏకైక మార్గమని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో భాగంగా.. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆయన మొక్కలు నాటారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో పచ్చదనం పెంపొందించాలని అన్నారు.పిల్లలను పెంచినట్టుగానే మొక్కలకు కూడా పేర్లు పెట్టుకొని పోషించాలని అన్నారు. ప్రభుత్వం నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. భవన నిర్మాణ అనుమతి ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా చెట్లు పెంచాలని విధించే నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.స్థలం ఉన్నప్పటికీ మొక్కలు నాటకపోతే ఇంటి యజమానికి జరిమానా విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ కాంత్, కార్పొరేటర్లు కల్వల శిరీష సంజీవ్. జెట్టి జ్యోతి రమేష్ ,పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ ,మహంకాళి స్వామి ప్రభుత్వ బాలుర జూనియర్ కళశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడీగా పోటీ చేస్తున్న చెరుకుపల్లి నరేందర్ ను గెలిపించండి

**- మండల కాంగ్రెస్ నాయకుల పిలుపు.**



బయ్యారం:ఆగస్టు.06(నిజం చెపుతాం)భారత జాతీయ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాహుల్ గాంధీ స్ఫూర్తితో నేటి యువత పార్టీ కి ప్రాతినిథ్యం వహిస్తూ, కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఇల్లందు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రలోభాలకు,లొంగకుండా,అనుక్షణం పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు,పార్టీ బలోపేతానికి, అంకితభావంతో పనిచేస్తూ,యువతలో ఎప్పటికప్పుడు చైతన్యాన్ని కలిగించి యువ నాయకుడిగా ఎదుగుతున్న చెరుకుపల్లి నరేందర్ ను గెలిపించాలని బయ్యారం కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో కోరారు.పార్టీ పట్ల యువత పట్ల సమగ్ర బాధ్యత,సమగ్ర విశ్లేషణ కలిగిన వ్యక్తికి అండగా ఉండాలని తెలిపారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించాలని దళిత కుటుంబంలో పుట్టి నియోజకవర్గంలో అందరికి నోటిలో నాలుకల మెదులుతూ అందరి కష్టాలు తన కష్టాలుగా భావించి అందరికి అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తెలిసిన వారిగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు,నాయకత్వ లక్షణాలు కలిగినవాడు,ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమించేవాడు.పార్టీ లో కార్యకర్తలను ప్రేరేపిస్తూ వారికి వారి లక్ష్యాలను గుర్తు చేస్తూ అందరికి ఆదర్శంగా,సమాజం పట్ల,బాధ్యత కలిగిన చెరుకుపల్లి నరేందర్ కు అండగా నిలబడాలని కోరారు. ప్రజల సమస్యల విషయంలో అందరికి చెదోడు వాదోడుగా ఉంటూ ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడుగా ఎన్నుకొని కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి ధరి చేరేలా ఇందిరమ్మ రాజ్యం కోసం ఇల్లందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కోసం సహాయ సహకారాలు,అందించాలని,యువతకు,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సయ్య, అలెగ్జాండర్, శ్రీను,ఉపేందర్ ,నాగమణి,ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,( నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినస్వచ్ఛదనం- పచ్చదనం మంగళవారం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదన%శీ% కార్యక్రమంలో పాల్గొని అక్కడున్నటువంటి సిబ్బందితో నాయకులతో ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ వారి యొక్క బాధ్యతగా స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని తమ తమ గ్రామాలలో విస్తృతంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ యొక్క వర్షాకాలంలో నిత్యం ప్రజలు డెంగీ మలేరియా జ్వరాల బారిన పడుతుండడంతో వారి గురించే ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టమన్నారు నియోజకవర్గ ప్రజలు అనునిత్యం వారి యొక్క పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి జబ్బున బారిన పడకుండా జాగ్రత్తలను వహించాలని అలాగే మీ యొక్క దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్లో ఎలాంటి చిన్న జ్వరం వచ్చిన తక్షణమే డాక్టర్లను సంప్రదించాలన్నారు. జరాలు వచ్చినవారు. ఆజాగ్రత్త వహించొద్దన్నారు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ యొక్క కార్యక్రమానికి గాను నెల్లికుదురు మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వండి




తొర్రూర్ ఆగస్టు 06(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల7వందల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 54,000 మంది ఇబ్బందికి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్టీఓల వద్ద చెక్కులు నిద్రపోతున్నాయని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆరోపించారు.తొర్రూరు లోని ఐఎఫ్టియు కార్యాలయంలో నేడు జరిగిన సంఘం కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం చూపిన బాటలోనే నేటి ప్రభుత్వం నడుస్తుందని ఫలితంగా ఎనిమిది నెలల నుండి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందటం లేదని అన్నారు. ఆగస్టు 1న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల జీతాల మాటేమిటి అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతనం- పచ్చదనం పేరుతో గ్రామాలలో శుభ్రత,పరిశుభ్రత అంటూ గ్రామపంచాయతీ సిబ్బందిపై అదనపు పని భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. క్రమం తప్పకుండా ఇవ్వాల్సిన జీతాల కోసమే దశల వారి ఆందోళన చేయాల్సిన దుస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏర్పడటం కార్మికుల ప్రజల ఆశలపై నీళ్లు చల్లటమేనని అన్నారు. కనీస వేతనం అమలు, ఉద్యోగుల పర్మినెంట్, సిబ్బంది సంఖ్య పెంచడం,పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యం కల్పించడం లాంటి ప్రధానమైన డిమాండ్స్ నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని తక్షణమే పరిశీలించి పరిష్కరించకపోతే మరోసారి సమ్మె బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు మాట్లాడుతూ సిబ్బంది జీతాల విడుదలపై ఎస్టీలలో చెక్కులు వేసి నేటికి 20 రోజులు గడుస్తున్న అవి విడుదలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, మాజీ మండల అధ్యక్షుడు తండా లింగమూర్తి, నాయకులు ధర్మారపు శ్రీనివాస్,భూక్య యాకుబ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కురవి గ్రామపంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**- స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం.**
**- దోమలు ఎక్కువగా ఉండే ఏరియాలను ప్రతిఘటించన అధికారులు.**

కురవి,నిజంచెపుతాం, ఆగస్టు, 06:కురవి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి దశ ఉద్యమ ఊపిరి,మలిదశ ఉద్యమ మార్గదర్శి,తెలంగాణ సిద్ధాంత కర్త శ్రీ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ యందు ఘనంగా నిర్వహించారు. మండల అధికారులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన్నారు.తదినంతరం స్వచ్ఛదనం పచ్చదనం (ఐదు రోజుల) కార్యక్రమంలో భాగంగా గ్రామంలోనే ఎక్కువగా బురదగా ఉన్న ప్రాంతాలను సిబ్బందులతో పూడ్చడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ...దోమలు ఎక్కువగా ఉండే ఏరియాలను ప్రతిఘటించి వాటిని నివారించడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వర్తించడం జరుగుతుందని,దాని ద్వారా దోమల నియంత్రించడం సులువు అవుతుందన్నారు.గ్రామాలో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చాని అని అన్నారు.దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రం చేస్తున్నామని తెపారు.అలాగే ప్లాస్టిక్ డ్రమ్స్,టైర్లు,చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త తీసుకుంటూ వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.,అందులో భాగంగా ఈ ఐదు రోజుల స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పూర్తిగా విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ రెడ్డి,ఎంపీడీవో వీరబాబు,పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో జరగని అవినీతి ప్రభుత్వం మారక సొసైటీ లో అవినీతి జరిగిందా




చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ ) బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరగని అవినీతి ప్రభుత్వం మారిన వెంటనే అవినీతి జరిగిందా అని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ఎద్దేవా చేశారు..చెన్నారావుపేట మండలం సొసైటీ లో అవినీతి జరిగిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని దొంగే దొంగ అన్నట్టు ఉందని బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ అన్నారు.చెన్నరావుపేట మండల సొసైటీ గోదాం ని శంకుస్థాపన చేసి ప్రారంభించింది ఆనాటి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..ఆనాడు జరగని అవినీతి ప్రభుత్వం మారిన వెంటనే అవినీతి జరిగిందా అని ప్రశ్నించారు...ఆనాటి పాలక వర్గం ఎలా తీర్మానం చేసిందని ఆనాడు లేని విచారణ ఈనాడు ఎలా చేస్తారని మంద యాకయ్య గౌడ్ ప్రశ్నించారు..గౌనె సంచుల పైన కోట్లకు కోట్లు వెనకేసుకున్న నాయకుల మీద విచారణ చేస్తే బాగుంటదని ఆయన అన్నారు.కమీషన్ ల మీద కోట్లు సంపాదించిన వారి పైన విచారణ ఎక్కడ పోయిందని అన్నారు.రైతు రుణమాఫీ అయిన రైతులు సంబరాలు చేసుకుంటున్నారని రుణమాఫీ ని ప్రక్క దారి పట్టించడానికి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు..రైతులకు పైరవీలు లేకుండా నేడు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం పైన బురద చల్లే కార్యక్రమం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి లేదని మంద యాకయ్య అన్నారు..

## ఎస్టిలలో ఏబిసిడి వర్గీకరణకు ఎల్ హెచ్‌పిఎస్ నంగారాభేరి అనుకూలమే

**- భానోత్ సునీల్ నాయక్ ఎన్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,( నిజం న్యూస్). ఎస్టీలలో ఏబిసిడి వర్గీకరణకు ఎల్ హెచ్ పి ఎస్ నంగారాబేరి అనుకూలమేనని ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోతు సునీల్ నాయక్అన్నారు.మంగళవారం స్థానికంగా హరిత కాకతీయ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం భానోత్. ప్రవీణ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యకుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లో ఎల్ హెచ్ పి ఎస్ నంగారాభేరి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్. సునీల్ నాయక్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ లలో అట్టడుగున ఉండి సామాజికంగా వెనుకబడిన గిరిజన తెగలు , అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా వర్గీకరణ జరగవలసిందేనని చెప్పడం జరిగింది. ఎస్టి తెగలలో కొన్ని తెగలు ఎక్కువగా లాభపడ్డాయని అగ్రకుల నాయకులు, అదేవిధంగా రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు పదే పదే చెప్పడం జరుగుతుంది. మనకు తెలంగాణా లో 10% రిజర్వేషన్ అమలు అవుతుంది. ఈ రిజర్వేషన్ సరిఅయిన పద్దతిలో అమలు చేస్తే రాజ్యాంగ బద్దంగా లంబాడీలకు రావలసిన వాటా వస్తుంది. మన తోటి ట్రైబ్స్ మన మీద పడి ఏడవకుండా మేమెంతమందిమో మాకు అంత వాటా, అనే నానుడితో ఎవరి వాటా వాళ్ళను కేటాయించాలని చెప్పడం జరిగింది. అప్పుడు వాళ్లకు కూడా అని రంగాలలో ఉద్యోగాలల్లో, మెడికల్ సీట్స్ లలో, ఇంజనీరింగ్ సీట్స్ లలో, మరే ఇతర రిజర్వేషన్ లలో వాళ్లకు కూడా సామాజిక న్యాయ ప్రాతిపదికన ప్రాధాన్యత లభిస్తుందని అభిప్రాయపడినారు . ఆదివాసీ సోదరులు మీరు సుప్రీం కోర్ట్ లలో లంబాడీస్ నూ ఎస్టి లలో నుంచి తీసివేయాలానే డిమాండ్ నూ పక్కకు పెట్టి, ఎస్టి లలో వర్గీకరణ కోసం కొట్లాడాలని హితావు పలికినారు . ఎప్పటికైనా మనమందరం కలిసి మేము ఎంత మందిమో మాకూ అంతా వాటా అని నినాదంతో ముందుకు నడిచి సామాజిక సంఘాలను ఏకం చేసిన కుల వర్గ జమిలి పోరాట సిద్ధాంత యోధుడు కామ్రేడ్ మారోజు వీరన్న సిద్ధాంతాన్ని గుర్తు చేసుకోవాలనిలిచెప్పడం జరిగింది. ఎస్టి లను కూడా వర్గీకరణ చేస్తామని తెలంగాణా టైగర్ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాము. ఈ కార్యక్రమం లో రేవంత్ నాయక్, సంతోష్ నాయక్, నాగు నాయక్, హరీష్ నాయక్, మను నాయక్, భాద్రీనాయక్, పూలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి ఉత్సవాలు



తొర్రూర్ ఆగస్టు 06(నిజం న్యూస్) తొర్రూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 90 వ జయంతి ఉత్సవాలు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి విక్రమ్ అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మంగళ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి జెఎసి నాయకులు కల్వకొలను ప్రవీణ్ రాజ్ మరియు తొర్రూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ చారి పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తంగళ్ళపల్లి సోమసత్తయ్య వార్డు కౌన్సిలర్లు భూసాని రాము రోజా ప్రభుదాస్ కొలువుల శంకర్ నరుకుటి గజానంద్ కర్నే నాగరాజు జంపన్న గజ్జల ఉపేంద్ర చారి కల్లూరి కుశాల్ రాగి శ్రీనివాసచారి అబ్బలపూరి పూర్ణచారి చెన్నోజు విజయకుమార్ కాసోజు శ్రీనివాసచారి మియాపురం రమాకాంత్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ ఆగస్టు 6 నిజం న్యూస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి నేతృత్వంలో మరిపెడ బంగ్లాలోని చందా శంకర్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, అంటీ బయాటిక్స్, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న పేషంట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వారికి తగిన చికిత్స కొరకు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేసి, స్థానిక పోలీస్ శాఖ వారి మరియు రెవెన్యూ శాఖ వారి సహకారం తో చందా శంకర్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరిపెడ బంగ్లాలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు (%=వీూ%)వారి స్థాయికి మించి వైద్యముచేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు చేయబడుతున్నాయని వారు అందజేయు వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములుగా అనారోగ్యం పాలవుతున్నారని మెడికల్ షాప్ నిర్వహిస్తు దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం వుందని రానున్న కాలము లో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు. ప్రథమ చికిత్స నిర్వాహకులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకోకూడదని వారు నిర్వహించు చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ ఎయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము" అని మాత్రమే ప్రధర్శించవలెనన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రధర్శించరాదని వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని వారు స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదని, వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ ఎక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని వారు రోగులకు ఇన్ పెషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని వారు రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం,అబార్షన్లు చేయుట,కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని, వారు రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యదికారి డాక్టర్ రవి, జిల్లా ఉప మాస్ మీడియాఅధికారి ప్రసాద్, డిపిఎంఓ రవీందర్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్ కేవి రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ ఏఎస్ఐ మహేందర్, కాని స్టేబులు కైలాసం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 06 నిజం న్యూస్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఎంపీపీ ఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు అని అన్నారు.తెలంగాణ ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయి అందరి హృదయాలలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్, సందీప్,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



గూడూరు ప్రతినిధి ఆగస్టు 06 (నిజం చెబుతాం) గూడూరు మండలం మత్రిమిట్ట గ్రామానికి చెందిన ధనసరి వెంకన్న తండ్రి నరసయ్య, 40 సంవత్సరాలు, కోయ, వ్యవసాయం అను అతను ఈరోజు ఉదయం 9 గంటల 40 నిమిషాల ప్రాంతంలో తన వ్యవసాయ భూమి వద్దకు అని సైకిల్ పై వెళుతున్న క్రమంలో, గూడూరు నుండి నర్సంపేట వైపుకు వెళ్తున్న గుర్తుతెలియని తెలుపు రంగు కారు యొక్క డ్రైవర్ కారును అతివేగంగా ఆ జాగ్రత్తగా నడిపి వెంకన్నను వెనకవైపు నుండి ఢీకొట్టి, ఆపకుండా పారిపోయినాడు. వెంకన్న సైకిల్ పై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి, చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినాడు. మృతుడి భార్య ధనసరి కవిత గారి ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తగూడ ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ యాక స్వామి నాయక్




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి కుశ కుమార్ వారు నూతనంగా కొత్తగూడలో విధులు నిర్వహిస్తున్న [illegible] మర్యాదపూర్వకంగా కలిసినలంబాడి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బానోత్ యాక స్వామి నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## వివిధ పార్టీలకు చెందిన నాయకులకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు6(నిజం న్యూస్ ) భారతీయ జనతా పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గార్ల గడ్డ తండ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు అంగోత్ వీరన్న , మూడ్ నవీన్ , ఆంగోత్ సుబ్బు, బానోత్ వీరునాయక్, అజ్మీరా సంతోష్, మూడ్ శ్రీకాంత్, బానోత్ రాజు, పాల్తియ అన్వేష్, మట్టేవాడ రవి , మరియు తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్, సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని తెలియజేసారు.

## రెండవ రోజు కొనసాగిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం



మహాదేవపూర్(భూపాలపల్లి) ఆగస్టు 06 (నిజం చెపుతాం, న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం నుండి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో, గ్రామ కార్యదర్శులతో సంబంధిత గ్రామస్థాయి అధికారులతో, [illegible] నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు కొనసాగుతుందని మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య అన్నారు. మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం నాడు రెండవ రోజు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని మొదటి, మరియు రెండవ వాటర్ ట్యాంకుల దగ్గర చుట్టూ పరిసరాలు శుభ్రం చేసి, క్లోరినేషన్ టెస్ట్ ద్వారా వాటర్ ను పరిశీలించారు. మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వాటర్ ట్యాంక్ లా చుట్టూ ఉన్న చెత్తను, మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజలి, స్థానిక ఏఎన్ఎం కనకదుర్గ, వెలుగు సిసి ఉపేంద్ర, మరియు అంగన్వాడీ కార్యకర్తలు శాంత, చంద్రకళ, ఆశ వర్కర్లు శ్రీదేవి, సారక్క, వెలుగు ఏఓ లు సృజన్, మహేశ్వరి, కరోబార్ రాజమౌళి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన నిరుపేద కుటుంబానికి పోలీసు ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం.



గార్ల, ఆగస్టు 6, నిజం న్యూస్:- ఇటీవల అనేక నెలలుగా బెడ్ పై ఉండి అనారోగ్యంతో మృతిచెందిన ఇంద్ర నగర్ కు చెందిన, బైక్ మెకానిక్ వల్లపుదాసు యుగేందర్ నిరుపేద కుటుంబం యొక్క స్థితిగతులు తెలుకున్న గార్ల బయ్యారం సిఐ, బి,రవికుమార్ మరియు గార్ల ఎస్సై ఎన్, జీనత్ కుమార్ లు సమాజ సేవలో తమ వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటుగా 50 కేజీల బియ్యం మరియు ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు ఇచ్చినారు. ఈ విధంగా పోలీసులే నిరుపేద కుటుంబాన్ని సహాయం చేయడం పలువురు ప్రముఖులు మేధావులు ప్రజాప్రతినిధులు పోలీస్ వారిని అభినందించారు.

# తల్లిదండ్రుల కలలు పిల్లల ఎదుగుదలకు తోడ్పడతాయి

**- నీటిపారుదల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. ప్రవళిక రెడ్డి**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 06 (నిజం న్యూస్)బీ మండల పరిధిలోని రామంతాపూర్ గ్రామానికి వ్యవసాయ రైతు కుటుంబానికి చెందిన ప్రవళిక రెడ్డి నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇరిగేషన్) విభాగం (ఏఈఈ)లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. గ్రామంలోని సువర్ణ గోవర్ధన్ రెడ్డి దంపతులు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా కాలం గడుపుతున్న రైతు కుటుంబంలోని ఆణిముత్యం ప్రవళిక రెడ్డి మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రుల ఆనందాలకు అవధులు లేవన్నట్టుగా కుటుంబీకులతోపాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన ప్రవళిక మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల అభివృద్ధిని కోరుకునే దేవుళ్ళు లాంటి తల్లిదండ్రుల సహకారంతో ఉన్నతంగా చదువుకొని ఉద్యోగం సాధించడం పట్ల గర్వంగా ఉందని ఆమె అన్నారు. ఎల్లప్పుడు మన మంచిని కోరే తల్లిదండ్రులకు అధ్యాపకులకు మనం ఎప్పుడు రుణపడి ఉండాలని వాళ్ల కలలు మన ఎదుగుదలకు దోహదం చేస్తాయన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి ఘన నివాళులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచవాణి సింగారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వ రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి , బిజెపి నాయకులు గొంగళ్ళ బాలేష్ తో కలిసి పాల్గొని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ గారు మాట్లాడుతూ తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ ని ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ అభివృద్ధి కోసం మనమందరం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, గుండె నరేష్, అజయ్ యాదవ్, రావుల శ్రీకాంత్, పెద్ది స్నేహ,శంకర్ ముదిరాజ్, దినేష్, అశోక్ గౌడ్, గడిల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, జగదీష్, వెంకటేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ చిన్నమ్మ ( సుష్మ స్వరాజ్ ) కు ఘన నివాళులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,( నిజం న్యూస్ )మేడ్చల్ జిల్లా కాచవని సింగారం గ్రామంలో మాజీ కేంద్రమంత్రి, తెలంగాణ చిన్నమ్మ సుష్మాస్వరాజ్ వర్ధంతి కార్యక్రమం బిజెపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వ రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులు గోంగల్ల బాలేష్ తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందేందుకు బీజేపీ తరుపున ముఖ్య పాత్ర వహించారని అందుకే తెలంగాణ ప్రజలు,నాయకులు సుష్మాస్వరాజ్ ని చిన్నమ్మగా పిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామారావు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్, మేడ్చల్ రూరల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి, జంగయ్య, సత్యనారాయణ రెడ్డి, గుండె నరేష్, అజయ్ యాదవ్, రావుల శ్రీకాంత్, పెద్ది స్నేహ, శంకర్ ముదిరాజ్, దినేష్, అశోక్ గౌడ్, గడిల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, జగదీష్, వెంకటేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు,

# యుద్ధనౌక గద్దర్ అన్నకు ఘన నివాళులు-ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6,( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచవని సింగారం గ్రామంలో ప్రజాగలం యుద్ధ నౌక గద్దర్ అన్న వర్ధంతి కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వా రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి నాయకులు గొంగళ్ళ బాలేష్ తో కలిసి పాల్గొని వారికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు ఈ సందర్భంగా వైయస్సార్ మాట్లాడుతూ గద్దర్ అన్న తన ఆట,పాటల ద్వారా ప్రజలను చైతన్యం వంతం చేశారని, సమస్య ఎక్కడుంటే అక్కడ వాలిపోయి గళం విప్పేవారని. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేశారన్నారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని,ప్రజానాట్య మండలిని స్థాపించి కాలికి గజ్జె కట్టి,ఆటపాటల ద్వారా ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారని.దేశ రాజ్యాంగ,ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయమని,పాట ఉన్నంతవరకు గద్దర్ అన్న తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని,ఆయన ఆశయ సాధనకు మన అందరం కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అజయ్ యాదవ్, గుండె నరేష్, రావుల శ్రీకాంత్, శంకర్ ముదిరాజ్, జగదీష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు,

# మానసిక వికలాంగులున్న బస్తీ దావకణలో కరెంటు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయడం సరికాదు



**- స్వలాభం కోసం అనుమతులు లేకుండా కరెంటు ట్రాన్స్ఫర్ షిఫ్టింగ్ కు శ్రీకారం**
**- ఊరేమైనా పర్వాలేదు కాసులు ఇస్తే చాలు..!**
**- ప్రభుత్వ అధికారిని బెదిరింపులకు గురిచేస్తున్న పెద్దమనిషి**

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 06 (నిజం న్యూస్)బీ ప్రైవేట్ వ్యక్తుల స్వలాభం కోసం ఫ్లాట్ల డిమాండ్ కోసం కరెంటు ట్రాన్స్ఫర్ అడ్డుగా ఉందని ఆన్యంపుణ్యం ఎరుగని మానసిక వికలాంగుల పునరావాస భవన సమీపంలో ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయడం సరికాదని మండల మహిళా సమైక్య మహిళలు విమర్శించారు. కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మదనాపురం రోడ్డు 13వ వార్డులో ప్రభుత్వ భవనంలో మానసిక వికలాంగుల పునరావాస విద్యాలయం , పట్టణ బస్తీ దావకాన , మహిళా శక్తి కుట్టుమిషన్ వంటి మూడు సముదాయాలు గల భవనం ఆవరణలో ప్రమాదకరమైన కరెంటు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం పట్ల మహిళలతోపాటు పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు పేర్కొంటున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రైవేట్ వ్యక్తుల స్థలాన్ని కొంతమేరకు కేటాయించుకొనైనా ప్రమాదాలు నివారించాలి కానీ.. నిరంతరం కొనసాగు బస్తీ దవకణ , మానసిక వికలాంగుల విద్యాలయం , మహిళా శక్తి కుట్టుమిషన్లు గల ప్రభుత్వ భవనం ముందు ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొల్ప వద్దని అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ పట్టణ సాధారణ పర్యవేక్షణకు వచ్చినటువంటి జాయింట్ కలెక్టర్ మానసిక పునరావాస వికలాంగులు , బస్తీ దావకాన , మహిళలు ఉండేటువంటి భవన సమీపంలో ప్రమాదకరమైన కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయవద్దని కమిషనర్ సూర్య కుమార్ ను ఆదేశించినట్లుగా మహిళలు పేర్కొన్నారు. మొత్తం మీద ప్రభుత్వ భవనం ఆవరణలో ట్రాన్స్ఫారం షిఫ్టింగ్ కోసం స్థల యజమానుల నుండి పెద్ద మనుషుల చలామణి అవుతున్న నాయకునికి పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టినట్లుగా తెలుస్తోంది. ఊరు ఏమైనా పర్వాలేదు మనం ఒక్కరం బాగుంటే చాలు అన్నట్లు అందిన కాడికి కాసులు వసులకు పాల్పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ భవనం ముందు కరెంటు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేస్తే నీకు ఏమైందని ప్రభుత్వ అధికారిని బెదిరించి అనుమతులు లేకుండా ట్రాన్స్ఫార్మ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్ వివరణ...



ప్రభుత్వ స్థలంలో ట్రాన్స్ఫారంను షిఫ్ట్ చేయాలని కౌన్సిలర్ తీర్మానం చేసామే కానీ.. కచ్చితంగా అక్కడే ఏర్పాటు చేయాలని తీర్మానించ లేదన్నారు. ట్రాన్స్ఫారం షిఫ్ట్ కోసం విద్యుత్ అధికారులుకే సంబంధం ఉంటుందని మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## విద్యుత్ శాఖ అధికారి ఏడి శివ శంకర్ రెడ్డి వివరణ...



ప్రైవేట్ వ్యక్తులు ఎవరైన ట్రాన్స్ఫార్మ్ ర్ షిఫ్ట్ చేసుకోవడానికి అప్లికేషన్ దరఖాస్తు చేసుకుంటే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రమాదకరమైన స్థలము కాదని పరిగణించాకే ట్రాన్స్ఫర్ ఏర్పాటుకు పండ్లు ప్రారంభించాలని అన్నారు. కానీ ఇప్పటివరకు ట్రాన్స్ఫర్ షిఫ్ట్ చేయడానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని తెలిపారు.

# రైతు వేదికలో నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు క్యాంపును, ఇండ్లు , మండలంలో నీ వివిధ రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



ఇల్లంతకుంట, ఆగస్టు-06 (నిజం చెపుతాం) ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని రైతు వేదికలో ఆచార్య జయ శంకర్ చిత్రపటానికి వేసి నివాళు లర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూజిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు, సహాయ పరికరాల గుర్తింపు కోసం ఆగస్టు 5 నుంచి ఆగస్టు 10 వరకు ప్రతి రోజు ఒక చోట ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగులు తమ వెంట సదరం వైద్య ధృవీకరణ పత్రం లేదా 40% వికలాంగత్వం మించినట్లు ఫిజీషియన్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం, యూ.డి.ఐ.డి. కార్డు ఆహార భద్రత కార్డు ఆధార్ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తీసుకొని రావాలని, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ పొందడానికి 80% వికలాంగత్వం, మిగిలిన ఉపకరణాలు పొందడానికి 40% వికలాంగత్వం ఉంటే సరిపోతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 3 సంవత్సరాల తర్వాత జిల్లా కలెక్టర్ చొరువతో దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు సహాయ పరికరాలు అందించేందుకు దివ్యాంగుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టామనిఅన్నారు.దివ్యాంగుల గుర్తింపుకోసంఏర్పాటుచేసిన క్యాంపులనువినియోగించుకొని దివ్యాంగులు వారికి అవసరమైన ఉపకరణాలు సహాయ పరికరాలు పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటి మండల కేంద్రంలోని రెండు పడకల గదుల ఇండ్లను పరిశీలించినారు.రెండు పడక గదుల ఇండ్లకు ఉన్నటువంటి రహదారి సమస్యను త్వరలో పరిష్కరించి పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపినారు.పక్కనే గల కే.జీ.బీ.వీ విద్యాలయంను సందర్శించి 6,8,10 తరగతుల విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో షాట్ పుట్ పోటీలో పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు అర్చిత,అంకిత లను సన్మానించారు. కేజీబీవీ భవనం పై అంతస్తు లో అసంపూర్తిగా ఉన్నటువంటి డార్మటరీ నీ పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.ఇల్లంతకుంట నుండి వెంకట్రావుపల్లి మీదుగా సిద్దిపేట వెళ్లే రహదారి మరమ్మతులు చేపట్టడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి, తొరగా మరమ్మతు చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి. ఓ. శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి బుద్ధ నాయుడు, ఎం.పి.డి. ఓ , తాసిల్దర్ , జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం సాటే విధంగా ఆదివాసి దినోత్సవాన్ని.. ఘనంగా నిర్వహించాలి.. పాయం పిలుపు



చర్ల ఆగస్టు 6( నిజం న్యూస్ ) ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సాటే విధంగా ఆదివాసీ ప్రజానీకం ఘనంగా నిర్వహించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పిలుపునిచ్చారు మండలం మంగళవారం నాడు లక్ష్మి కాలనీలో తోలే లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల్లో 30 కోట్ల మంది ఆదివాసీలు ఉన్నట్లు అంచనా లు ఉన్నాయని భారత దేశంలో పాలకుల విధానాల వల్ల ఆదివాసీల పరిస్థితి మనుగడ కోల్పోయి దేశవ్యాప్తంగా ఇప్పటికే 85 ఆదివాసి తెగలు అంతరించిపోయినట్లు నివేదికలు తెలుపుతున్నాయని అన్నారుఆదివాసి ప్రాంతాల్లో స్వయం పాలిత ఆటానామస్ కౌన్సిల్ను ప్రకటించి దేశవ్యాప్తంగా ఆదివాసి ప్రాంతాల జిల్లాలో స్వయం పాలన కౌన్సిల్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎస్పీలు ఆదివాసిల కౌన్సిల్ తీర్మానాలను అమలు చేసే విధంగా పాలనాపరమైన వ్యవస్థను రూపొందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారుఆరవ షెడ్యూల్ ప్రాంతాల కౌన్సిల్గా దేశంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉన్న 10 రాష్ట్రాలలో కూడా ఆదివాసుల స్వయం పాలన కోసం అటానమస్ కౌన్సిల్ను ప్రకటించాలి భారతదేశంలో గోండ్వానా భూభాగం ప్రాంతంలో ఉన్న 10 కోట్ల జనాభా ఆదివాసులు ఉన్నారని 14వ శతాబ్దం నుండి 18 శతాబ్దం వరకు గోండ్వానా రాజ్యాలు బ్రహ్మాండంగా విలసిల్లాయని అన్నారుఆదివాసి జాతులకు మాత్రమే జాతీయస్థాయిలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మహిళా మండలి నాయకులు సోడి లక్ష్మి పునేమ్ శాంత తాటి సమ్మక్క వేల్పుల అనిత పాయం స్వరూప వాసం పార్వతి పుణెము లక్ష్మి పుణెము బయమ్మ పుణెము రమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



భద్రాచలం ఆగస్టు 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం అర్.టి.ఓఆఫీసు లోఈరోజుతెలంగాణా రాష్ట్ర సాధన లోఒకరైన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఉద్యమంతో పాటు స్వరాష్ట్ర ప్రగతిలో వారందించిన స్ఫూర్తి, సబ్బండ వర్గాల సమున్నతే లక్ష్యంగా సాగిన పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించడమే ప్రొఫెసర్ జయశంకర్ కుమనం అందించే ఘన నివాళి అని ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# మురుగుగా మారిన రహదారి సమస్య పరిష్కరించకపోతే నిరసన వ్యక్తం చేస్తా

**- మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్**



దేవరకద్ర/కొత్తకోట 06 (నిజం న్యూస్)బీ కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డులోని ప్రధాన రహదారి అయిన కొత్తూరు బాటలో మురుగునీరు నిల్వ ఉండడంతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. వార్డు ప్రజలతోపాటు స్కూల్ కి వెళ్ళు విద్యార్థిని విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్ కు , మున్సిపల్ కమిషనర్లకు పలుమార్లు వినతులు అందించిన పట్టించుకోవడంలేదని కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కొత్తూరు రహదారిని పట్టించుకోకపోవడంతో ఎవరికివారు కబ్జాలు చేసుకుంటున్నారని ప్రజల రాకపోకలు స్తంభించి పోతున్నాయని అన్నారు. పార్టీలు ఏమున్నా ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులుగా తమ కర్తవ్యాలు నిర్వహించాలని.. వార్డు ప్రజలు వికలాంగులు వృద్ధులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 11వ వార్డులోని రోడ్లన్నీ అధ్వానంగా తయారై ప్రమాదాలు జరుగుతున్నాయి.. కావున మున్సిపల్ చైర్మన్ కమిషనర్ వార్డులోని కాలనీలను సందర్శించి రహదారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రెండు మూడు రోజుల్లో రహదారి సమస్యలు పరిష్కరించకపోతే మురుగు కాలువ రోడ్డు మీద కూర్చొని నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# కరెంటు షాక్ తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 5 లక్షల చెక్ అందజేసిన ఏ. ఈ శ్రీనివాసులు



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 06 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని జీడిపల్లి గ్రామంలో గత సంవత్సరం జూన్ నెలలో కరెంట్ షాక్ తో మరణించిన పల్లెమొని శివ తండ్రి పేరు పల్లె ముని పర్వతాలు కి 5 లక్షల రూపాయల చెక్కు ను కల్వకుర్తి పట్టణంలోని కరెంటు ఆఫీసులో మంజూరైన 5 లక్షల చెక్కును మృతుని కుటుంబానికి అందజేసిన ఏ.ఈ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అంజన్ రెడ్డి ,పురం, శేఖర్ రెడ్డి,వనం వీరస్వామి భాషమోని రవి,జీడిపల్లి బిజెపి బూత్ అధ్యక్షులు ముత్తుమన్న శ్రీనివాసులు, ముదిరాజు సేవకుల రాజు తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



వేములవాడ,ఆగస్టు 6,(నిజం చెపుతాం)ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాపటానికి పూలువేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.రాజన్న ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ మరియు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం పాటుపడతామని తెలుపుతూ ఒక విద్యావేత్తగా అనేకమంది జీవితంలో వెలుగులు నింపి, తెలంగాణ రావాలని తపనపడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఈ రాజేష్,డీఈ రఘునందన్, ఏ ఈ నాగరాజు, గోలి శ్రీనివాస్, ఈఓ సిసి ఎడ్ల శివ, వంశీ మోహన్ ఉన్నారు.

# బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపిన న్యాయ వాదులు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 6,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణ కేంద్రంలో కోర్టు ఆర్డర్ లను బేఖాతర్ చేస్తూ కోర్టును, న్యాయ వాదులను కించపరుస్తూ మాట్లాడుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గత 6 రోజులుగా కోర్టు విధులు బహిష్కరణను కొనసాగిస్తూ జిల్లా న్యాయ వాదులందరు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

## వ్యవసాయ శాఖ అధికారుల బదిలీలు

పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 06(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక వీరేంద్రనాథ్ నాయుడు మణుగూరు క్లస్టర్ ఏఈఓ సాధారణ బదిలీల నేపథ్యంలో మణుగూరు మండలం నుండి పినపాక మండలం బదిలీపై వెళ్లారు లిడి.కేశవరావు పినపాక మండ లం జానంపేట నుండి సాధార ణ బదిలీల్లో భాగంగా దమ్మపేట మండలానికి బదిలీ అయ్యారు, ముత్యాలనాగేశ్వరరావుఖమ్మం జిల్లా తల్లాడ మండలం నుండి జానంపేటకు బదిలీ అయ్యారు, పినపాక మండలం ఏడుల్ల బ య్యారం ఏఈఓ కేలక్ష్మణరావు మరుగురు మండలానికి బదిలీ అయ్యారు, బూర్గంపహాడ్ మం డలం సారపాక ఎఇఓ అశ్వ పురం మండలానికి బదిలీ అయ్యారు, దాసరి శృతి ఏ ఈ ఓ ఇల్లందు మండలం నుండి బూర్గంపాడు మండ లానికి బదిలీ అయ్యారు,

## తెలంగాణ సిద్ధాంత కర్తఆచార్య జయశంకర్.కు ఘననివాళి



భద్రాచలం ఆగస్టు 6 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ సిద్ధాంత కర్త.తొలి దశ.మలిదశ ఉద్యమాన్ని తీవ్రతరం చేసితెలంగాణసాధనకు మూలస్తంభం గా నిలబడ్డ వ్యక్తి. గొప్ప మేధావి కొత్తపల్లి జయశంకర్ సార్ అని బిఆర్ఎస్.నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. మానేరామకృష్ణఅన్నారుమంగళవారంస్థానిక అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా రావులపల్లి. మానే మాట్లాడుతూ సాధించిన తెలంగాణ లో ఆ ఫలాలు ప్రజాలందరికి దక్కలాని చివరి వరకు తెలంగాణ కోసం. నిలబడ్డ గొప్ప శిఖరం జయశంకర్ సర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలా రాజు.ఐనాల రామకృష్ణ.లంకపల్లి విశ్వనాధ్. బత్తుల నర్సింహులు. దానియేలు ప్రదీప్. యువరాజు. చిట్టిమల్ల అనిల్ తదితరులు ఉన్నారు.

**మధిర ఆగస్టు 6 నిజం చెపుతాం** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు ది.



6 న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ జి. అరుణ ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఓరుగల్లు బిడ్డగా తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు రవీంద్రారెడ్డి ప్రసంగిస్తూ 14 ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ రాష్ట్ర సాధన మహోత్సవంలో ప్రజాసంఘాలు చేసిన పోరాటాన్ని రాజకీయ ప్రక్రియ ద్వారా జరిగే ఉద్యమ ప్రస్థానాన్ని సమన్వయం చేసుకుంటూ జయశంకర్ ఏ విధంగా నిలిచారో కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ యస్.ఇందిర, యన్ యస్ యన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సుజాత, అఫ్రోజ్, శ్రీనివాసరావు, అనిత, మాధురి,అధ్యాపకేతర సిబ్బంది అఫ్జల్, సత్యవతి,సునీల్, హరినాథ్, నాగలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలి



భద్రాచలం ఆగస్ట్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న రెండు రోజులపాటు హైదరాబాదులోని, బాలా నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెంచ్ ప్రెస్ క్రీడాకారులకు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ పిలుపు నిచ్చింది.ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,అన్ని జిమ్ సెంటర్లలో ఉన్న కోచ్ లందరికీ కూడా, మీ దగ్గర ప్రాక్టీస్ చేయించిన పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వివరాలను ఈ నెల 16వ తారీకు లోపు జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి కి పంపగలరు. మరియు ఈ పోటీలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు కూడా తమ యొక్క ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావలెను. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కూడా కలదు. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ అనే క్రీడ ద్వారా స్పోర్ట్స్ కోటాలో విద్యా మరియు ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు వస్తాయని తెలిపారు. మరిన్ని వివరముల కొరకు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి 9966588688 వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ 9493421088 కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, 8639090580 నెంబర్లను సంప్రదించగలరు.

## బహూళార్ధ సాదక ఆరోగ్య కార్యకర్తల స్త్రీ గిరిజన శిక్షణా



**- పాఠశాల వసతి గృహమును పర్యవేక్షించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ఆగస్టు 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లో ఐటిడిఏ ఆవరణలో ఉన్నబహూళార్ధ సాదక ఆరోగ్యకార్యకర్తల స్త్రీ గిరిజన శిక్షణా పాఠశాల వసతి గృహమును పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.వర్షాలకు బిల్డింగు మీరు వస్తుందని విద్యార్థులు తెలియజేయగా సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బలుసు నాగ సతీష్, భీమవరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో అలమటిస్తున్నాం... 17నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

**- ప్రజావాణిలో గిరిజన ఔట్ సోర్సింగ్ కార్మికుల వినతి.సిఐటియు**



భద్రాచలం ఆగస్టు 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:17నెలలుగా జీతాలులేక ఆకలితో అలమటిస్తున్నాం మాకు జీతాలు ఇప్పించండి అంటూ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సిఐటియుయూనియన్ ఆధ్వర్యలో గిరిజన కార్మికులు ప్రజావాణిలో నోడల్ ఆఫీసర్ దివ్యా ఐఏఎస్.వినతిపత్రంఅందజేశారు. ఈసదర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.మధు ,రాష్ట్ర కార్యదర్శికె.బ్రహ్మాచారిమాట్లాడుతూ గిరిజన కార్మికులు ఆకాలిబాదలు ప్రభుత్వాని పట్టదా అని ప్రశ్నించారు.17నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలా?అని ప్రశ్నించారు.జీతాల కోసం ఎన్నిసార్లుఅధికారులను కలిసినా పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఫైనాన్స్ డిపార్టు మెంట్ లో వేతనాల చెక్కులు పెండింగ్ లో వున్నాయని వాటిని క్లియర్ చేసి వెంటనే జీతాలు చెల్లించేవిధంగాచర్యలు తీసుకోవాలని నాయకులు దివ్యా ఐఏఎస్.విజప్తి చేశారు..క్యాటరింగ్ విధానం వల్ల జీతం 12500నుండి 9200/- తగ్గించారని అన్యాంగా జీతాలు తగ్గించారని జీవో 60ప్రకారం15600/- జీతం ఇవ్వాలని క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని కోరారు.సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా ఐఏఎస్ మాట్లాడుతూ కార్మికుల ముందే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రిటరికి ఫోన్ చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలిని చెప్పారు.ఫైనాన్స్ డిపార్టుమెంట్ లో పెండింగ్ లో వున్న చెక్కులు వెంటనే (పాస్ చేసేవిధంగా )క్లియర్ చేసేవిధంగా ఆర్థిక శాఖ కార్యదర్శితో మాట్లా డి జీతాలు వచ్చేవిధంగా కృషిచేస్తామనిహామీఇచ్చారు. జీవో ఎం ఓ60అమలు జీతాల పెరుగుదస విషయాలు ప్రభుత్వందృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు,కుంజా జయ,బాదవత్ రామ ,కట్రంతిరువతమ్మ,లక్ష్మన్,ఈనం.వద్మ,న్వరావ ,లాలయ్య,భద్రమ్మ,బాదవత్ రమేష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్ధల తిరుమలరావు జిల్లా ఉపాధ్యక్షుడు దేపంగి వెంకటరమణ, లను ఘనంగా సన్మానించి రాష్ట్ర నాయకులు

**- యస్.సి.వర్గీకరణకు తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టుకు,రాష్ట్రంలో యస్.సి.వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేసిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణ పడి ఉంటాము**

**- మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే మాదిగ జే.ఏ.సి.లక్ష్యంలి**

**- మాదిగలకు 12% రిజర్వేషన్ అందినప్పుడే,యస్.సి.వర్గీకరణకు అర్థం.**

**- డా.పిడమర్తి.రవి నాయకత్వంలో మాదిగలు 12% రిజర్వేషన్ సాధించి తీరుతాము**

**- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:- మోదుగు.జోగారావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల మండల కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్ హాల్లో డా. పిడమర్తి.రవి నాయకత్వంలో ఢిల్లీ లో పోరాడి యస్.సి.వర్గీకరణ సాధించిన మాదిగ జే.ఏ.సి.సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిలమారావు. జిల్లా ఉపాధ్యక్షుడు దేపంగి వెంకటరమణ లకు ఘన సన్మానం చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా పాల్గొన్న మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ నాయకుడు, ఉన్నత విద్యావంతుడు డా.పిడమర్తి.రవి నాయకత్వంలో యస్.సి. వర్గీకరణ సాధించాలంటే ఢిల్లీ కేంద్రంగా ఉద్యమం చేస్తేనే,యస్.సి.వర్గీకరణ సాధ్యం అవుతుందని నమ్మి, యస్.సి.వర్గీకరణ ఉద్యమాన్ని ఢిల్లీ స్థాయికి చేర్చి, మొట్ట,మొదటిగా డిల్లీలో జంతర్ - మంతర్ లో నిరసన దీక్ష చేసి,యస్.సి.వర్గీకరణ సమస్యను దేశ వ్యాప్తంగా చర్చకు తీసుకొని వచ్చిన వ్యక్తి డా.పిడమర్తి.రవి అని తెలిపినారు.అనేక మార్లు డా.పిడమర్తి.రవి ఛలో ఢిల్లీ కార్యక్రమంలో యస్.సి వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న మాదిగ జే.ఏ.సి. సిద్దెల తిరుమలరావు.దేపంగి వెంకటరమణ లను మోదుగు.జోగారావు సన్మానిస్తూ,ఈ రోజు వర్గీకరణ సాధించు కోవటం చాల ఆనందంగా ఉన్నదని,ఈ విజయం యస్.సి.లోని అన్ని ఉప కులాల విజయం అని అన్నారు.మాదిగలు 12% రిజర్వేషన్ సాధించి నప్పుడే,ఈ వర్గీకరణకు అర్థం అని అన్నారు.యస్.సి.వర్గీకరణ తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టుకు,రాష్ట్రంలో అమలు చేస్తామని మొట్ట మొదటగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణ పడి ఉంటామని,వారికి ధన్యవాదాలు తెలిపినారు.డా.పిడమర్తి. రవి నాయకత్వంలో మాదిగలు 12% రిజర్వేషన్ సాధించి తీరుతామని తెలిపినారు.ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతి ఒక వ్యక్తి సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు. సుంకనపల్లి నాగరాజు. శనగారపు కుమారస్వామి. పంది గంగాధర్ మహారాజ్. న్యాయవాది ఇందుమూరు అశోక్ కుమార్. లింగంపల్లి రవేష్. మాదిగ జే.ఏ.సి. మండల అధ్యక్షుడు కన్నెగంటి వేణు. మీడియా మిత్రులు నైన్ నారపు నాగేశ్వరరావు.మిద్ది పాక యాదగిరి. ఏంపల్లి సత్తిష. పోడుతూరి వెంకటేష్.కే.సత్తిబాబు. తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి %ూ% షాదీ ముబారక్ వరం..

**- కల్యాణలక్ష్మి%ూ%షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, పినపాక రైతు వేదికలో మండల పరిధిలోని 33 నీరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు మంజూరైన కల్యాణలక్ష్మి %ూ% షాదీ ముబారక్చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి %ూ% షాది ముబారక్ ఒక వరం లాంటిది అన్నారు..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..అమలు చేసినటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, రైతులు, రైతు కూలీలు, యువకులకు, నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు..భద్రాచలంలో మార్చి 11న ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేశామని ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు...రైతుల యొక్క రుణాలు మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు...రైతులకు,నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు,నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు..అదేవిధంగా మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టుకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.ఎంపీ ఓ రామకృష్ణ సెక్రటరీ ఉమామహేశ్వర రావు, ప్రభుత్వ డాక్టర్ దుర్గ భవాని, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకట్రెడ్డి మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు సింగరేణి జిఎం ని కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు లింగంపల్లి రమేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయవలసిందిగా జిఎంని కోరడం జరిగింది మణుగూరు సింగరేణి జిఎం సానుకూలంగా స్పందించి త్వరలో చేర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి.రమేష్ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి.బ్రహ్మ తేజ డి ఎం ఎస్ నాయకులు శివకుమార్ కుంటా.రవికుమార్ పోలోజు. లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు

## ఐదేండ్లలో అక్కున చేర్చుకున్నారు మీ రుణం

**- మర్చిపోలేను-అశ్వరావుపేట పట్టణ ఎంపిటిసి వేముల భారతి**



భద్రాచలం ఆగస్టు 6 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:: అశ్వరావుపేటఐదేండ్లలో అక్కున చేర్చుకున్నారు మీ రుణం మర్చిపోలేను-ఎంపీటీసీ వేముల భారతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వరావుపేట మండలం, పట్టణ ఎంపీటీసీగా ఈనెల 5వ తారీకు తో ఐదు సంవత్సరాలు పదవీ కాలాన్ని ప్రజలు ఇచ్చిన మన్నన్నలతో పూర్తి చేసుకున్నానని వేములభారతి సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఓ గృహిణిగా ఇంటికి పరిమితమైన నన్ను ప్రజలు గుర్తించి ప్రజాసేవకు నన్ను పరిచయం చేసి మండల ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క ఓటర్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా, వేముల భారతి మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై ఎన్నో పోరాటాలు చేపట్టానని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నానని అంతేకాకుండా కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు మా వంతు చేయూత అందించామని, దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కోసం జిల్లా వ్యాప్తంగా పాటుపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అమే అన్నారు అంతేకాకుండా రానున్న రోజుల్లో ఏ హామీలను అయితే ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశాము ప్రజల పక్షాన పోరాడి ఆ హామీలను సైతం పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి నా వంతు కృషి చేస్తానని ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాలలో ముందుకు వెళతానని ఆమె అన్నారు.

## సహకార బ్యాంకు ఇచ్చిన రుణాలన్నీ షరతులు లేకుండా మాఫీ చేయాలి



**- రేపాకుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు.**

టేకులపల్లి ఆగష్టు 06(నిజం చెబుతాం న్యూస్) జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో ఇచ్చిన రుణాలన్నీ ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సహకార బ్యాంకు సీఈవో రుణ మాఫీ పొందిన సభ్యులు పట్టాదారు పాసుపుస్తకాలు, ధరణి1బి,15 సం,,ల నుండి ఈసీ,ఆదార్ కార్డు,పాన్ కార్డు, రేషన్ కార్డు, డిసిసిబి బ్యాంకు,పాస్ ఫోటోలు, సంఘం లోను పుస్తకం తీసుకునిరావాలని షరతులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, ఏజెన్సీ ప్రాంతంలోసాగు భూమి ఖాస్తులో ఉన్న వారికి,పోడు భూములకు రుణాలు పొందిన గిరిజన,గిరిజనేతరులకు సీఈవో చెప్పిన పత్రాలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్న రుణాలన్నీ మాఫీ చేసిందని, సహకార బ్యాంకు లో ఇలాంటి కొర్రీలు పెట్టడం సరికాదని అన్నారు, వెంటనే రుణమాఫీ అయిన రైతులందరికీ రీ షెడ్యూల్ చేసి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,పూనెం స్వామి,కుంజ రమేష్,పూనెం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సీలింగ్ ఫాన్స్ పంపిణీ




భద్రాచలం ఆగస్టు 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలంస్థానిక ప్రభుత్వ హై స్కూల్ నందురోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన సీలింగ్ ఫ్యాన్స్ పంపిణీ చేయటం జరిగింది.రోటరీ క్లబ్ ఎప్పుడు సామాజిక కార్యక్రమాలలో ముందు వుంటుంది అని పిల్లలు మీరు మంచిగా చదివి వృద్ధిలోకి రావాలని ప్రెసిడెంట్ బాలాజీ చెప్పటం జరిగింది.ఈ కార్ర్యమంలో లో ప్రోగ్రాం చైర్మన్ వరలక్ష్మి సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ పి. మహాలక్ష్మీ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఫీ, సభ్యులుచలపతి,పాషా,శేషుకుమార్, రామకృష్ణ,బాలు మహేంద్ర, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ, ఉపాద్యాయని ఉపాద్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు: అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంత భాగాన్ని కొట్టేసిన హైకోర్టు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చిన్న పత్రికల్లో పని చేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది..ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016 లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది.. చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్ నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే. శ్రీనివాస రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. 'చిన్న పత్రికల్లో పని చేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీ లుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు.. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది..

# పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లమర్యాద పూర్వకంగా కలిసిన ఏడూర్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లని, మర్యాదపూర్వకంగా కలిసి పూలబొక్కే ఇచ్చిన పినపాక మండలం బయ్యారం నూతనంగా సీ.ఐ గా భాద్యతలు చేపట్టిన వి. వెంకటేశ్వరరావు

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు




జనరల్ మేనేజర్ దుర్గంరాంచందర్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిత్యనారాయణ: ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జనరల్ మేనేజర్ సమావేశ మందిరం లో సింగరేణి అధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఎ ే డ ు ం క ు నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ ముందుగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం ప్రసంగిస్తూ...ఆచార్య జయశంకర్ నైతిక విలువలు, గొప్ప వ్యక్తిత్వం కలబోసిన మహా మనిషి, గొప్ప విద్యావేత, వారు తొలిదశ నుండి మలి దశ వరకు తెలంగాణ సాధన కొరకు చేసిన భావజాల వ్యాప్తి, ఆరు దశబ్దాల పాటు సాగిన ఉద్యమంలో ముందు చూపుతో వారు అందించిన అచెంచల పోరాట స్ఫూర్తి అజరామరమైనది. తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో గౌరవపదమైన శాశ్విత స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ఆ మహనీయుడు కన్న కలలను ఆశయ సాధనను సహకారం చేసేందుకు మనం అంతా కంకణ భధులమై మన తెలంగాణ రాష్ట్రాన్ని మరింతగా ప్రగతి పధంలో నడిపేందుకు తద్వారా మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానం లో నిలిపేందుకు చిత్త శుద్ధితో కృషి చేయటమే మనం వారికి అందించే నిజమైన నివాళి అవుతుంది అని జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు శ్యామ్ సుందర్ ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు (డిజిఎం) శ్రీనివాస మూర్తి సర్వే ఆఫీసర్ శైలెందర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబీరుద్దీన్ డివై ఎఫ్ఎం రమేశ్ సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ రామేశ్వర్ రావు జిఎం పిఏ రాంబాబు ఏఐటియుసి పిట్ సెక్రెటరీ రాజశేకర్ జాన్ వెస్లీ, మరియు మినిస్ట్రియల్ స్టాఫ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా శ్రీనివాసులు



పెనుబల్లి: ఆగస్టు 6 (నిజం న్యూస్ ) మండల పరిషత్ అధ్యక్షులు పదవి కాలం ముగియటం తో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది అందులో భాగంగా పెనుబల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డి. శ్రీ నివాసులు సర్వే లాండ్ శాఖ ఖమ్మం కు చెందిన అధికారిని నియమించారు. మంగళవారం పెనుబల్లి యం పి డి ఓ కార్యాలయం లో ఆయన భాద్యతలు స్వీకరించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు అర్పించిన..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 06 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మల్లికార్జున శర్మ, రాజేశ్వరమ్మ, గోవింద్ చారీ, శ్రీకళ, సాయన్న, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, బసవయ్య, నయీమ్, రాజ్ కుమార్, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కుటుంబ రావు, శ్రీనివాస్, మహేష్ చారీ, పుండరికం, లక్ష్మి, కుమారి, వాణి, జయమ్మ, గౌసియా, ముంతాజ్ బేగం, చంద్ర కళ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# టి.జె.ఎస్ రాష్ట్ర కార్యాలయంలో మహనీయులకు నివాళులు..



మహేశ్వరం, ఆగస్టు 6 నిజం, న్యూస్ ప్రతినిధి: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి మరియు ప్రజా యుద్ధనౌక గద్దరన్న, సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుల చిత్ర పటానికి పూలమాల వేసి ఘణ నివాళులు అర్పించిన టి.జె.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం టి.జె.ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిల్వర్ డేల్ స్కూల్‌పై విద్యాశాఖ ఉదాసీనత

**- తెలిసిన వారే వదిలేద్దామనే ధోరణితో విద్యాశాఖ అధికారులు**
**- అద్దె భవనంలోని సెల్లార్ లో స్కూల్ నిర్వహణ**
**- మౌళిక వసతులు కరువు**
**- విద్యాహక్కు చట్టానికి తూట్లు**
**- సీబీఎస్ఈ పేరిట స్కూల్ యాజమాన్యం దందా చేస్తున్న విద్యాశాఖలో మాత్రం చలనం లేదు**
**- విద్యాశాఖ చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో..?**




- జిల్లా, మండల విద్యాధికారులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నట్లేనా? అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి

చేవెళ్ల, ఆగస్టు 06 (నిజం న్యూస్) : ఒకే యాజమాన్యానికి చెందిన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ మరియు చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలోని చిట్టంపల్లి గేట్ దగ్గర గల వికారాబాద్ జిల్లా పుడూర్ మండల పరిధికి చెందిన సిల్వర్ డేల్ స్కూల్ పాఠశాల పేరుతోనే సొంతంగా ముద్రించిన పుస్తకాలను విక్రయించిన, ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్న, పరిమితికి మించిన విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్న, సీబీఎస్ఈ పేరిట దందా చేస్తూ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్న వ్యవహారంను నిజం దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చినా విద్యాశాఖ నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. దీంతో విద్యాశాఖ ఉదాసీనత ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యాశాఖ చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. జిల్లా, మండల విద్యాధికారులు స్కూళ్ల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నట్లేనా? అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. చిట్టంపల్లి గేట్ దగ్గర కొనసాగుతున్న సిల్వర్ డేల్ స్కూల్ కు అనుమతులు ఒక చోట తీసుకుని, చిట్టంపల్లి గేట్ దగ్గర నివాసముంటున్న అద్దె భవనంలోని సెల్లార్ లో తరగతులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ బీజాపూర్ రహదారి పక్కనే గల ఆ అద్దె భవనంకు ముందు వైపు కమర్షియల్ సెటర్ లలో వ్యాపార సముదాయాలు కొనసాగుతుండగా, వెనుక భాగంలోని సెల్లార్ లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ భవనం రెండో అంతస్తులో ఫంక్షన్ హాల్ తయారై ప్రారంభానికి రెడీగా ఉండడం గమనార్హం. రెండు అంతస్తుల అద్దె భవనంలోని సెల్లార్ లో తరగతులు నిర్వహిస్తూ, ఎలాంటి ఫైర్ సెఫ్టీ లేకుండా పసి విద్యార్థుల జీవితాలతో స్కూల్ యాజమాన్యం చెలగాటం ఆడుతుంది. స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తెలిసిన వారే వదిలేద్దామనే ధోరణితో విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం నిబంధనలను ఇంతగా ఉల్లంఘించినా విద్యాశాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించడం లేదు. విద్యాశాఖ అధికారుల అండతోనే సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ప్రతి ప్రాంతాన్ని ప్రకృతి వనం చేసే ప్రయత్నం%ౌ%స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



శేరిలింగంపల్లి, 06 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,డీసీ రజినీకాంత్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేసి, మొక్కలు నాటిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్ని అన్నారు .మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయని అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణాల్లో పరిశుభ్రతను పచ్చదనంని పెంచేలా స్వచ్ఛ - పచ్చదనం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం స్వీకారం చుట్టిందని అన్నారు.మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందవచ్చు.స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమాన్ని అందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని వారు అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కేవలం ఐదు రోజులు కార్యక్రమం కాదని ఇది నిరంతరంగా ప్రజలు కొనసాగించాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా పచ్చగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, డిఈ విసాలాక్షి, ఏఈ జగదీష్,యుబిడీ మేనేజర్ విక్రమ్ చంద్ర,స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్,జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగ మల్లిఈశ్వరి ఎలక్ట్రికల్ ఏఈ నిఖిత కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,గోపనపల్లి గ్రామం వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 06 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లో నూతనంగా ప్రారంభించిన సీసీ రోడ్డు పనులు పూర్తి అయిన సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం మిగిలిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు కు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంప్ లను తొలగించి సీసీ రోడ్డు నిర్మాణం క్రమంబద్ధికరంగా చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఏఈ రమేష్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, షఫీ, ముక్సిద్, రాజన్, జోషి స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ క్షేమం

**- మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగరాజు గౌడ్..**




మాడ్గుల ఆగష్టు 06 (నిజం చెపుతాం) : మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో సోమవారం రాత్రి 9గం =ల సమయంలో ఓ గుర్తు తెలియని మహిళ వెంట పాప,బాబును చూసిన గ్రామస్తులు వారు 100 కాల్ చేయగా పెట్రోలింగ్ సిబ్బందికి అందిన సమాచార మేరకు అక్కడికి తక్షణమే చేరుకొని అనుమానస్పదంగా కనిపించిన మహిళను విచారించగా కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలోని చెంచోలి మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కుమిలి భాయ్ గా గుర్తించారు.ఆ సమయంలో ఆమెకు పురిటి నొప్పులు వస్తుండగా స్థానిక మహిళల సహాయంతో ఆమెకు సుఖ ప్రసవం జరగగా కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి కానిస్టేబుల్ రాజేందర్,హొంగార్డ్ సురేష్ లు తల్లి బిడ్డలను ఆటోలో మాల్ వరకు తరలించి అక్కడి నుండి కోఠి ప్రసుతి వైద్యశాలకు 108 అంబులెన్సు ద్వారా తరలించగా తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్టు సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్**




( నిజం న్యూస్ ఆగస్టు 06 నందిగామ నితిన్ )రంగారెడ్డి జిల్లా : నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు గుండాల చంద్రయ్య అనే వ్యక్తులకు షాద్నగర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 67500.60000 రూ. చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేద కుటుంబాలకు ఓ వరం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల అధ్యక్షులు జంగ నరసింహులు ఎంపీటీసీ కుమారస్వామి వెంకమ్మగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్ గుండాల సాములయ్య చీర నరసింహులు దేవేందర్ గౌడ్ గుండాల వేణు రాఘవేందర్ వడ్డే శ్రీను గుండాల రాజయ్య నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

**- బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్**




చేవెళ్ల, ఆగస్టు 06 (నిజం న్యూస్) :కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ ను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్ ఏర్పాటు చేస్తామని, నిధులు ఇస్తామని తెలియజేయడం జరిగిందని, డిక్లరేషన్ లో ప్రధానంగా అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి రుణాలు, షెడ్యూల్ కులాల వెనుకబడిన సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్ నిర్మాణాలపై బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినా ఇంతవరకు దళితుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అనంత్ రెడ్డి, నితీష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయసింహా రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్, పవన్, జైపాల్, భాస్కర్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదు టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారి కృష్ణమూర్తి...



గండిపేట్, ఆగస్టు 6 (నిజం చెపుతాం): అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపి అధికారి కృష్ణమూర్తి హెచ్చరించారు. మెహిదీపట్నం ఆలపాటి నగర్ లో ఓ భవనానికి స్టీల్ ప్లస్ టు అనుమతి తీసుకొని, అదనంగా మూడవ అంతస్తు నిర్మాణం చేపట్టాడు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి అధికారులు మంగళవారం అక్రమంగా నిర్మించిన మూడవ అంతస్తు కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని అవసరమనుకుంటే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని మరోసారి హెచ్చరించారు. ఈ కూల్చివేతలో సెక్షన్ అధికారి నర్సింగ్ రావు తోపాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై చెత్త వెయ్యవద్దు: దేవర వంశీ



గండిపేట్, ఆగస్టు 6 (నిజం చెపుతాం): రోడ్ల పై చెత్త వేయవద్దని జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ఇంటింటికి వచ్చిన ఆటో లోనే చెత్తను వేయాలని బిజెపి నాయకులు దేవర వంశీ ప్రజలను కోరారు. గుడిమల్కాపూర్ లో చెత్త పేరుకుపోవడంతో జిహెచ్ఎంసి సిబ్బంది సహాయంతో మంగళవారం ఉదయం చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై చెత్త వేస్తే వర్షం పడి ఈగలు, దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడతారని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై చెత్తను వేయకుండా తమ ఇంటి వద్దకు వచ్చిన ఆటోలోనే చెత్తను వేయాలని వారు ప్రజలను కోరారు. స్థానిక నాయకులు నామ యాదగిరి, ముఖేష్, జిహెచ్ఎంసి డిపిఓ లలిత కుమారి, మహేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి హుండీ లెక్కింపు...

**- 9 పూజలకు గాను మొత్తం 11 లక్షల 22వేల546 నగదు...**
**- బంగారు, వెండి వివరాలను తెలుపని ఆలయ ఈవో కమిటీ చైర్మన్...**



గండిపేట్, ఆగస్టు 6 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారు మంగళవారం హుండీ లెక్కించారు. గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి జాతర గత నెల రోజులపాటు అమ్మవారికి తొమ్మిది పూజలను నిర్వహించినట్లు దేవాదాయ శాఖ ఏఈ శ్రీనివాసరాజు, ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం లోని లక్షలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు . కాగా గతంలో రెండు పర్యాయాల పాటు హుండీ లెక్కింపు కొనసాగిందని, అంతేకాకుండా మంగళవారం కూడా మళ్లీ హుండీ లెక్కింపు కొనసాగిందని మొత్తము 11 లక్షల 22,546 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. గత నెల రోజులు పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని బంగారం, వెండి తో పాటు విదేశీ కరెన్సీ నోట్లు కూడా వివరాలను వెల్లడించలేదని పలువురు భక్తులు ఆరోపించారు.